ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజా ప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దినపత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :289 గురువారం ఆగష్టు 13 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com


PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# సామాన్యులకు చుక్కలు చూపిస్తున్న...

## సంగారెడ్డి జిల్లా సదాశివపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము ..?




- రిజిస్ట్రేషన్‌కు భారీ వసూళ్ల ఆరోపణలు.. డాక్యుమెంట్ రైటర్ల పెత్తనం...!
- ప్రభుత్వ కార్యాలయమా లేక మధ్యవర్తుల అడ్డానా అనే విధంగా మారింది ..?
- ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాల్సిన సంగారెడ్డి జిల్లా సదాశివపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అవినీతి ఆరోపణలతో మరోసారి చర్చనీయాంశంగా మారింది.?
- రిజిస్ట్రేషన్ ప్రక్రియలో సామాన్య ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడుతోందని, డాక్యుమెంట్ రైటర్ల సిండికేట్ ప్రభావం పెరిగిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.?







(తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం సంగారెడ్డి జిల్లా సదాశివపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం)//మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నిఘాలో భాగంగా:ప్రతి రిజిస్ట్రేషన్‌కు 20,000 ఇరవై వేల రూపాల నుండి 50,000 యాబై వేల రూపాయల వరకు అదనంగా వసూళ్లు..?ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఆన్లైన్ ఫీజులు చెల్లించిన తర్వాత కూడా ఒక్కో రిజిస్ట్రేషన్‌కు 50,000 యాబై వేల రూపాయల పై మాటే అదనంగా వసూళ్లు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ?వివాదాస్పద ఆస్తుల విషయంలో లక్షల రూపాయల వరకు డిమాండ్లు ఉంటాయనే ప్రచారం స్థానికంగా సాగుతోంది.!**డాక్యుమెంట్ రైటర్లదే అసలు పెత్తనమా..?** సదాశివపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కంటే డాక్యుమెంట్ రైటర్లే రిజిస్ట్రేషన్ వ్యవహారాలను ప్రభావితం చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.?రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జరిగే అనేక వ్యవహారాల్లో ప్రైవేట్ వ్యక్తుల జోక్యం పెరిగిందనే ఆరోపణలు ఉన్నాయి.! **ఫిర్యాదులు ఉన్న చర్యలు ఎందుకు లేవు...?** ఈ వ్యవహారంపై గతంలో ఆధారాలు పంపాలని కోరిన జిల్లా రిజిస్ట్రేషన్ అధికారుల నుంచి ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించలేదని పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. !దీంతో ఫిర్యాదులపై విచారణ జరుగుతోందా లేదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.?రియల్ ఎస్టేట్ లావాదేవీలపై అనుమానాలు...అక్రమాలకు అండా..?కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులకు నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. అసైన్డ్, ఇనాం, ప్రభుత్వ భూములకు సంబంధించిన లావాదేవీలపై కూడా సమగ్ర విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు.! **ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పేది ఎవరు..?** ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీబీ, విజిలెన్స్ దాడులు జరుగుతున్న నేపథ్యంలో ✓దాశివపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వినిపిస్తున్న ఆరోపణలపై కూడా సమగ్ర విచారణ జరిపి, నిజానిజాలు వెలికితీయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.?ఆరోపణలు నిజమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నా సదాశివపేట ప్రజానికం వేచి చూడండి అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో మీ మా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో



మన
ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
ప్రజా ప్రతినిధి
ప్రజా ప్రతినిధి NEWS టీ.వి
తెలుగు దినపత్రిక
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :289 గురువారం ఆగష్టు 13 2026, పేజీలు - 4 వేల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# తెలంగాణ వ్యవసాయ విధానాలపై బిహార్ ఆసక్తి

- తుమ్మలతో బిహార్ వ్యవసాయ మంత్రి భేటీ
- ఆయిల్‌పామ్ సాగుపై అధ్యయనానికి బిహార్ సిద్ధం
- మఖానా సాగుపై తెలంగాణ దృష్టి
- సాంకేతిక పరిజ్ఞాన మార్పిడికి రెండు రాష్ట్రాల అంగీకారం




హైదరాబాద్, ఆగస్టు 12 (మనప్రజాప్రతినిధి): తెలంగాణలో అమలవుతున్న వ్యవసాయ విధానాలు, రైతు సంక్షేమ కార్యక్రమాలు, సాంకేతిక ఆధారిత వ్యవసాయ వ్యవస్థ దేశంలోని ఇతర రాష్ట్రాల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బిహార్ వ్యవసాయ మంత్రి విజయ్ కుమార్ సిన్హా బుధవారం సచివాలయంలో తెలంగాణ వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిశారు. వ్యవసాయ రంగంలో పరస్పర సహకారం, పంటల వైవిధ్యీకరణ, సాంకేతిక పరిజ్ఞానం మార్పిడి, రైతుల ఆదాయ పెంపు వంటి అంశాలపై ఇరువురు మంత్రులు విస్తృతంగా చర్చించారు. తెలంగాణలో అమలవుతున్న ఆధునిక వ్యవసాయ విధానాలపై బిహార్ ప్రతినిధి బృందం ప్రత్యేక ఆసక్తి కనబరిచింది. సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న డిజిటల్ సేవలను తుమ్మల నాగేశ్వరరావు వివరించారు. రైతులకు వాతావరణ హెచ్చరికలు పంపించడం, రైతు నేస్తం కార్యక్రమం 2

# జైలు గోడల మధ్య విద్యా విజయం




- ఎన్ఐఓఎస్ ద్వారా 78 మంది ఖైదీలు ఎస్ఎస్‌సీ ఉత్తీర్ణులు
- విద్య, పునరావాసానికి జైళ్ల శాఖ వినూత్న చర్యలు
- ఉత్తీర్ణులైన ఖైదీలకు ప్రత్యేక రిమిషన్ ప్రకటించిన డీజీ
- ఉన్నత విద్య, ఐటీఐ కోర్సులకు కొత్త అవకాశాలు

2

# ఎయిడ్స్ నియంత్రణకు భారీ అవగాహన ర్యాలీ




- 1500 మందితో నగరంలో విస్తృత ప్రచారం
- రెండు నెలల పాటు రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు
- హెచ్ఐవీ నివారణలో అందరి భాగస్వామ్యం అవసరం
- పాల్గొన్న మంత్రి పొన్న

2

# ఉపాధ్యాయుడిగా మారిన కలెక్టర్

- పదో తరగతి విద్యార్థినులకు ఇంగ్లిష్ పాఠం
- విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలపై ప్రత్యేక దృష్టి



- కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని సూచన

నిజామాబాద్, ఆగస్టు 12 (మనప్రజాప్రతినిధి): నిజామాబాద్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా బుధవారం ఎడపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులతో ప్రత్యేకంగా మమేకమయ్యారు. తన పర్యటనలో భాగంగా కలెక్టర్ ఏకంగా ఉపాధ్యాయుడి పాత్రలోకి మారి పదో తరగతి విద్యార్థినులకు ఇంగ్లిష్ పాఠాన్ని బోధించారు. తరగతి గదిలోకి వెళ్లిన కలెక్టర్ విద్యార్థినులతో నేరుగా సంభాషిస్తూ పాఠంలోని అంశాలను వివరించారు. అనంతరం పలు ప్రశ్నలు అడిగి వారి అవగాహన స్థాయిని తెలుసుకున్నారు. విద్యార్థినులు చురుకుగా పాల్గొనేలా 2


# డిజిటల్ సేవల వినియోగంలో భారీ వృద్ధి



- డిజిలాకర్‌కు 72 కోట్ల వినియోగదారులు
- ఉమంగ్‌లో 798 కోట్ల లావాదేవీలు
- గ్రామీణ ప్రాంతాలకు డిజిటల్ సేవల విస్తరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 12 (మనప్రజాప్రతినిధి): దేశంలో డిజిటల్ సేవలు వేగంగా విస్తరిస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వ ప్రధాన డిజిటల్ వేదికలైన డిజిలాకర్, ఉమంగ్ ప్లాట్‌ఫామ్‌లు విశేష ఆదరణ పొందుతున్నాయని కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. రాజ్యసభలో మంగళవారం ఆయన మాట్లాడుతూ గత మూడేళ్లలో డిజిలాకర్ వినియోగదారుల సంఖ్య 72.43 కోట్లకు చేరిందని వెల్లడించారు. ఈ వేదికపై 72.86 కోట్ల డాక్యుమెంట్ యాక్సెస్ లావాదేవీలు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఉమంగ్ ప్లాట్‌ఫామ్ కూడా గణనీయమైన పురోగతి సాధించిందని మంత్రి వివరించారు. ప్రస్తుతం ఈ వేదికలో 11.66 కోట్లకు పైగా వినియోగదారులు నమోదు కాగా, సుమారు 798 కోట్ల లావాదేవీలు జరిగాయని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను ఒకే వేదికలో అందుబాటులోకి 2

# 12,900 ఏళ్ల నాటి మానవ ఆనవాళ్లు వెలుగులోకి



- తుర్కియే గుహలో కీలక పురావస్తు ఆవిష్కరణ
- వేటగాళ్ల జీవనశైలికి స్పష్టమైన ఆధారాలు
- ప్రాచీన మానవ చరిత్రపై కొత్త వెలుగులు

తుర్కియే, ఆగస్టు 12 (మనప్రజాప్రతినిధి): తుర్కియేలోని తూర్పు నల్ల సముద్రం ప్రాంతంలో పురావస్తు శాస్త్రవేత్తలు అత్యంత కీలకమైన ఆవిష్కరణ చేశారు. ట్రాబ్జోన్ సమీపంలోని కోస్కర్లీ గుహలో సుమారు 12,900 ఏళ్ల క్రితం నాటి మానవ ఆనవాళ్లను గుర్తించారు. ఈ ఆవిష్కరణ ద్వారా ప్రాచీన వేటగాళ్ల జీవన విధానం, వారి సాంకేతిక నైపుణ్యాలు, సామాజిక జీవనంపై విలువైన సమాచారం వెలుగులోకి వచ్చింది. పరిశోధన ఫలితాలను ప్రముఖ 'యాంటిక్విటీ' జర్నల్‌లో ప్రచురించారు. ట్రాబ్జోన్‌కు దక్షిణంగా సుమారు 2

# కన్నీటి కడలిలో పల్లా.....
# చిన్నాన్నకు ఆత్మీయ వీడ్కోలు!

మనప్రజాప్రతినిధి//దినపత్రిక,జనగామ:జనగామ నియోజక వర్గం. రాజకీయాల్లో ఎంత బిజీగా ఉన్నా..కుటుంబ బంధాలకు, ఆత్మీయ అనుబంధాలకు పల్లా రాజేశ్వర్‌రెడ్డి,ఇచ్చే ప్రాధాన్యతను చాటిచె ప్పే భావోద్వేగ దృశ్యం స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం వేలేరు మండలం షోడాషపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది.జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి,చిన్నాన్న,రిటైర్డ్ టీచర్ పల్లా జనార్దన్‌రెడ్డి,అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే,హుటాహుటిన షోడాషపల్లి గ్రామానికి చేరుకుని తన చిన్నాన్న భౌతికకాయాన్ని చూసి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు.కొద్దిసేపు మౌనంగా నిలబడి నివాళు లర్పించి,చిన్నాన్నతో తనకున్న



ఆత్మీయ అనుబంధాన్ని,చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కుటుంబానికి పెద్దదిక్కుగా,విద్యాబో ధనలో ఎంతో మందికి మార్గదర్శిగా నిలిచిన రిటైర్డ్ టీచర్ జనార్దన్‌రెడ్డి,సేవలను స్మరించుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.తన చిన్నాన్నపై ఉన్న ఆత్మీయతను పల్లా జనార్ధన్‌రెడ్డి,మృత దేహాన్ని స్వయంగా తన భుజాలపై మోసి అంతిమయాత్రలో పాల్గొన్నారు.ప్రజా జీవితంలో నిత్యం ప్రజల కోసం పనిచేసే ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి..ఆ క్షణంలో రాజకీయ నాయకుడిగా కాకుండా తనకు ఎంతో ఆప్తుడైన చిన్నాన్నను కోల్పోయిన ఓ కుటుంబ సభ్యు డిగా కనిపించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి,పరామర్శించి ఓదార్చారు.ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి ఎల్లప్పు డూ తాను అండగా ఉంటాను..ఎలాంటి ఆపద వచ్చినా తాను ఉన్నాననే భరోసాతో ధైర్యంగా ఉండాలని వారికి తెలిపారు.

# రోడ్డు పక్కన మృత్యుదేహం లభ్యం

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఆగస్ట్ 12,:చేగుంట జాతీయ రహదారి 44సులబ్ కాంప్లెక్స్ దగ్గర నార్సింగి మండలం జప్తి శివనూర్ గ్రామానికి చెందిన మ్యాకల సురేష్ (40) మృత్యు దేహం లభించింది, సులబ్ కాంప్లెక్స్ వాచ్మెన్, బిక్షపతి బుధవారం కాలకృత్యాలకు వెళ్ళగా, హైవె పక్కన చెట్టు కింద శవం కనిపించింది, వెంటనే చేగుంట పోలీసులు సమాచారం ఇవ్వగా, ఘటన స్థలానికి చేరుకున్న చేగుంట ఏఎస్ఐ శ్రీనివాస్, కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# తెలంగాణ వ్యవసాయ విధానాలపై బిహార్ ఆసక్తి

మెదటి పేజీ తరువాయి



ద్వారా వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించడం, పంటల నమోదు, ఉపగ్రహాల ద్వారా పంటల పర్యవేక్షణ, యూరియా బుకింగ్ యాప్, అగ్రిస్టాక్ వంటి కార్యక్రమాల ద్వారా వ్యవసాయాన్ని మరింత ఆధునికీకరిస్తున్నామని చెప్పారు. కృత్రిమ మేధస్సు ఆధారిత "కృషివాన్" వ్యవస్థ ద్వారా పంటల్లో వచ్చే సమస్యలను ముందుగానే గుర్తించి రైతులకు సకాలంలో సూచనలు అందిస్తున్నామని తెలిపారు. ఈ చర్యల వల్ల సాగు ఖర్చులు తగ్గడంతో పాటు దిగుబడులు, లాభాలు పెరుగుతున్నాయని వివరించారు.రైతు సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని తుమ్మల పేర్కొన్నారు. రైతుబంధు, రైతుబీమా, రైతు భరోసా వంటి పథకాలతో పాటు సన్న రకం వరికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల కోసం సుమారు రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. రూ.2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేయడంతో పాటు ఎకరానికి సంవత్సరానికి రూ.12 వేల రైతు భరోసా అందిస్తున్నామని తెలిపారు. దేశంలో అత్యధిక వరి ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని పేర్కొన్నారు. పంటల వైవిధ్యీకరణలో తెలంగాణ ముందంజలో ఉందని మంత్రి వివరించారు. వరి, పత్తితో పాటు మొక్కజొన్న, కందులు, సోయాబీన్, మామిడి, మిర్చి, పసుపు, ఆయిల్‌పామ్ సాగు గణనీయంగా పెరుగుతోందన్నారు. దేశంలో ఆయిల్‌పామ్ సాగులో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని, 2025–26లో 3.11 లక్షల ఎకరాల్లో సాగు చేసి 74 వేల మెట్రిక్ టన్నుల క్రూడ్ పామ్ ఆయిల్ ఉత్పత్తి సాధించామని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, నర్సరీలు, ప్రాసెసింగ్ యూనిట్లు, మైక్రో ఇరిగేషన్ సదుపాయాలపై బిహార్ మంత్రి ప్రత్యేకంగా వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బిహార్ వ్యవసాయ మంత్రి విజయ్ కుమార్ సిన్హా తమ రాష్ట్రంలో అమలవుతున్న వ్యవసాయ విధానాలను వివరించారు. బిహార్‌లో 91 శాతం మంది చిన్న, సన్నకారు రైతులేనని, రాష్ట్ర జనాభాలో 77 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని చెప్పారు. మఖానా, మొక్కజొన్న, పండ్లు, కూరగాయలు, చిరుధాన్యాల కోసం ప్రత్యేక వ్యవసాయ క్లస్టర్లు అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. దర్భంగా, మధుబని, సీతామర్హి ప్రాంతాల్లో మఖానా క్లస్టర్లు ఏర్పాటు చేసి ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్‌కు ప్రాధాన్యం ఇస్తున్నామని వెల్లడించారు. మఖానా ఉత్పత్తి అభివృద్ధి కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసినట్లు కూడా వివరించారు. ఆయిల్‌పామ్ సాగును బిహార్‌లో ప్రవేశపెట్టేందుకు ఆసక్తి వ్యక్తం చేసిన విజయ్ కుమార్ సిన్హా, త్వరలో అధికారుల బృందాన్ని తెలంగాణకు పంపనున్నట్లు తెలిపారు. అలాగే మఖానా సాగు, విలువ ఆధారిత ఉత్పత్తులు, మార్కెటింగ్ విధానాలను అధ్యయనం చేసేందుకు తెలంగాణ బృందం బిహార్‌ను సందర్శించనుంది. రైతుల ఆదాయం పెంచడం, పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించడం, మార్కెట్ అవకాశాలను విస్తరించడం లక్ష్యంగా రెండు రాష్ట్రాలు పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించాయి. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, ఉద్యానవన శాఖ ప్రతినిధులు, ఇరు రాష్ట్రాల వ్యవసాయ నిపుణులు పాల్గొన్నారు.

# జైలు గోడల మధ్య విద్యా విజయం

మెదటి పేజీ తరువాయి




హైదరాబాద్, ఆగస్టు 12: తెలంగాణ జైళ్ల శాఖ ఖైదీల విద్య, పునరావాసం, సామాజిక పునఃసమీకరణకు చేపట్టిన చర్యలు ఫలితాలను ఇస్తున్నాయి. జాతీయ ఓపెన్ స్కూలింగ్ సంస్థ (ఎన్ఐఓఎస్)తో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం ద్వారా తొలిసారిగా 78 మంది ఖైదీలు ఎస్–ఎస్‌సీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. చెర్లపల్లి కేంద్ర కారాగారం, నిజామాబాద్ కేంద్ర కారాగారం, హైదరాబాద్ మహిళా ప్రత్యేక కారాగారానికి చెందిన మొత్తం 108 మంది ఖైదీలు పదో తరగతి కోర్సులో చేరగా, వారిలో 78 మంది విజయవంతంగా పరీక్షలు పూర్తి చేశారు. చెర్లపల్లి కేంద్ర కారాగారం నుంచి 56 మంది, నిజామాబాద్ కేంద్ర కారాగారం నుంచి 15 మంది, మహిళా ప్రత్యేక కారాగారం నుంచి 7 మంది ఖైదీలు ఉత్తీర్ణులయ్యారు. ఖైదీలకు ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు అవసరమైన చోట ప్రైవేటు ఉపాధ్యాయుల సేవలను కూడా అందించారు. ఏడాది పాటు ప్రత్యేక తరగతులు, నమూనా పరీక్షలు, ప్రీబోర్డు పరీక్షలు నిర్వహించి వారికి శిక్షణ ఇచ్చారు.ఉత్తీర్ణులైన ఖైదీలకు తెలంగాణ జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా ధ్రువపత్రాలు అందజేసి అభినందించారు. విద్య ద్వారా జీవితాన్ని మార్చుకునే అవకాశం ప్రతి ఒక్కరికీ ఉండాలని పేర్కొంటూ, ఈ విజయం వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచే మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. కష్టాలను అధిగమించి విద్యను సాధించిన వారి పట్టుదలను ఆమె ప్రశంసించారు. ఈ సందర్భంగా పలువురు ఖైదీలు తమ అనుభవాలను పంచుకున్నారు. చదువు లేకపోవడం వల్ల సమాజంలో గౌరవం కోల్పోయామని, ఇప్పుడు విద్యతో కొత్త జీవితానికి మార్గం కనిపిస్తోందని తెలిపారు. ఒక ఖైదీ న్యాయశాస్త్రం చదివి పేద ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేయగా, మరొకరు చిన్నతనంలోనే విద్య లభించి ఉంటే జీవిత గమ్యం మారి ఉండేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఖైదీల విద్యాభివృద్ధికి చేసిన కృషికి గుర్తింపుగా ఎస్ఎస్‌సీ ఉత్తీర్ణులైన వారందరికీ డీజీ ప్రత్యేక రిమిషన్‌ను ప్రకటించారు. అలాగే ఈ విజయంతో ప్రేరణ పొంది, ఉత్తీర్ణులైన ఖైదీలను ఇంటర్మీడియట్ చదువులకు ప్రోత్సహిస్తామని వెల్లడించారు. ప్రస్తుతం మరో 47 మంది ఖైదీలు ఎస్ఎస్‌సీ కోర్సులో చేరడం విశేషమని తెలిపారు. అదనంగా, ఉత్తీర్ణులైన 78 మంది ఖైదీలు చెర్లపల్లి కేంద్ర కారాగారంలో ఏర్పాటు చేసిన ఐటీఐలో వృత్తి విద్యా కోర్సులు అభ్యసించే అవకాశముందని అధికారులు తెలిపారు. విద్యతో పాటు ఉపాధి నైపుణ్యాలు సాధించి స్వావలంబన దిశగా అడుగులు వేయాలని డాక్టర్ సౌమ్య మిశ్రా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐఓఎస్ ప్రతినిధులు, జైళ్ల శాఖ ఉన్నతాధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 12,900 ఏళ్ల నాటి మానవ ఆనవాళ్లు వెలుగులోకి

మెదటి పేజీ తరువాయి



40 కిలోమీటర్ల దూరంలో, సముద్ర మట్టానికి 1,030 మీటర్ల ఎత్తులో ఉన్న ఈ గుహను 2019లో గుర్తించారు. అనంతరం 2024లో శాస్త్రీయ తవ్వకాలు ప్రారంభించగా, పై పొరల కింద చెక్కుచెదరని స్థితిలో ఉన్న పురాతన అవశేషాలు బయటపడ్డాయి. 20 నుంచి 40 సెంటీమీటర్ల మందంతో ఉన్న ఈ పొరలో బూడిద, కాల్చిన కర్ర ముక్కలు, వేడికి రూపాంతరం చెందిన రాతి అవశేషాలు లభించాయి.కార్బన్ డేటింగ్ పరీక్షల ద్వారా గుహలో లభించిన బొగ్గు, జంతు ఎముకల వయస్సును 12,900 నుంచి 12,000 సంవత్సరాల మధ్యకాలానికి చెందినవిగా నిర్ధారించారు. ఈ కాలం ప్లీస్టోసీన్ యుగాంతానికి చెందినదిగా శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఆ సమయంలో ఈ ప్రాంతంలో మానవులు స్థిరంగా నివసిస్తూ వేట ఆధారిత జీవనాన్ని కొనసాగించినట్లు ఆధారాలు సూచిస్తున్నాయి. తవ్వకాల్లో అనేక రకాల రాతి పనిముట్లు బయటపడ్డాయి. రంగురంగుల చెకుముకి రాళ్లు, అబ్సిడియన్, డాసిటిక్ శిలలతో తయారైన ఎండ్–స్క్రాపర్లు, బ్లేడ్లు, పాయింట్లు, రంధ్రాలు చేసే పరికరాలు, బురిన్‌లు, అర్ధచంద్రాకార లూనేట్‌లు లభించాయి. గుహలోనే పనిముట్ల తయారీ జరిగిందని సూచించే రాతి కోర్లు, చెక్కిన ముక్కలు కూడా గుర్తించారు.పురాతన మానవుల వ్యక్తిగత అలంకరణలకు సంబంధించిన వస్తువులు కూడా పరిశోధకులను ఆకట్టుకున్నాయి. గాట్లు పెట్టిన జింక కొమ్ము ముక్క, రంధ్రం చేసిన జంతు పంటి వంటి వస్తువులు లభించాయి. వీటిని ఆ కాలంలో ఆభరణాలుగా ఉపయోగించి ఉండవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఇది ఆ సమాజంలో కళాత్మక భావనలు, వ్యక్తిగత అలంకరణ పట్ల ఆసక్తి ఉన్నట్లు సూచిస్తోంది. ఈ ప్రాంతంలో ఎపిపాలియోలిథిక్ కాలానికి చెందిన మానవ జీవనానికి ఇంత స్పష్టమైన ఆధారాలు లభించడం ఇదే తొలిసారి అని పరిశోధకులు తెలిపారు. ఇక్కడ లభించిన పనిముట్లు అనటోలియా, లెవాంట్, కాకసస్ ప్రాంతాల్లోని పురావస్తు అవశేషాలతో సారూప్యత కలిగి ఉండటంతో, వేల ఏళ్ల క్రితమే ఈ ప్రాంతాల మధ్య మానవ సంబంధాలు, జ్ఞాన మార్పిడి జరిగి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ ఆవిష్కరణ ప్రాచీన మానవ చరిత్ర పరిశోధనలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవనుందని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

# ఎయిడ్స్ నియంత్రణకు భారీ అవగాహన ర్యాలీ

మెదటి పేజీ తరువాయి




హైదరాబాద్, ఆగస్టు 12: తెలంగాణ జైళ్ల శాఖ ఖైదీల విద్య, పునరావాసం, సామాజిక పునఃసమీకరణకు చేపట్టిన చర్యలు ఫలితాలను ఇస్తున్నాయి. జాతీయ ఓపెన్ స్కూలింగ్ సంస్థ (ఎన్ఐఓఎస్)తో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం ద్వారా తొలిసారిగా 78 మంది ఖైదీలు ఎస్–ఎస్‌సీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. చెర్లపల్లి కేంద్ర కారాగారం, నిజామాబాద్ కేంద్ర కారాగారం, హైదరాబాద్ మహిళా ప్రత్యేక కారాగారానికి చెందిన మొత్తం 108 మంది ఖైదీలు పదో తరగతి కోర్సులో చేరగా, వారిలో 78 మంది విజయవంతంగా పరీక్షలు పూర్తి చేశారు. చెర్లపల్లి కేంద్ర కారాగారం నుంచి 56 మంది, నిజామాబాద్ కేంద్ర కారాగారం నుంచి 15 మంది, మహిళా ప్రత్యేక కారాగారం నుంచి 7 మంది ఖైదీలు ఉత్తీర్ణులయ్యారు. ఖైదీలకు ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు అవసరమైన చోట ప్రైవేటు ఉపాధ్యాయుల సేవలను కూడా అందించారు. ఏడాది పాటు ప్రత్యేక తరగతులు, నమూనా పరీక్షలు, ప్రీబోర్డు పరీక్షలు నిర్వహించి వారికి శిక్షణ ఇచ్చారు.ఉత్తీర్ణులైన ఖైదీలకు తెలంగాణ జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా ధ్రువపత్రాలు అందజేసి అభినందించారు. విద్య ద్వారా జీవితాన్ని మార్చుకునే అవకాశం ప్రతి ఒక్కరికీ ఉండాలని పేర్కొంటూ, ఈ విజయం వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచే మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. కష్టాలను అధిగమించి విద్యను సాధించిన వారి పట్టుదలను ఆమె ప్రశంసించారు. ఈ సందర్భంగా పలువురు ఖైదీలు తమ అనుభవాలను పంచుకున్నారు. చదువు లేకపోవడం వల్ల సమాజంలో గౌరవం కోల్పోయామని, ఇప్పుడు విద్యతో కొత్త జీవితానికి మార్గం కనిపిస్తోందని తెలిపారు. ఒక ఖైదీ న్యాయశాస్త్రం చదివి పేద ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేయగా, మరొకరు చిన్నతనంలోనే విద్య లభించి ఉంటే జీవిత గమ్యం మారి ఉండేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఖైదీల విద్యాభివృద్ధికి చేసిన కృషికి గుర్తింపుగా ఎస్ఎస్‌సీ ఉత్తీర్ణులైన వారందరికీ డీజీ ప్రత్యేక రిమిషన్‌ను ప్రకటించారు. అలాగే ఈ విజయంతో ప్రేరణ పొంది, ఉత్తీర్ణులైన ఖైదీలను ఇంటర్మీడియట్ చదువులకు ప్రోత్సహిస్తామని వెల్లడించారు. ప్రస్తుతం మరో 47 మంది ఖైదీలు ఎస్ఎస్‌సీ కోర్సులో చేరడం విశేషమని తెలిపారు. అదనంగా, ఉత్తీర్ణులైన 78 మంది ఖైదీలు చెర్లపల్లి కేంద్ర కారాగారంలో ఏర్పాటు చేసిన ఐటీఐలో వృత్తి విద్యా కోర్సులు అభ్యసించే అవకాశముందని అధికారులు తెలిపారు. విద్యతో పాటు ఉపాధి నైపుణ్యాలు సాధించి స్వావలంబన దిశగా అడుగులు వేయాలని డాక్టర్ సౌమ్య మిశ్రా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐఓఎస్ ప్రతినిధులు, జైళ్ల శాఖ ఉన్నతాధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.


# డిజిటల్ సేవల వినియోగంలో భారీ వృద్ధి

మెదటి పేజీ తరువాయి

తీసుకురావడంలో ఉమంగ్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ దూరదృష్టితో 2015 జులైలో ప్రారంభించిన 'డిజిటల్ ఇండియా' కార్యక్రమం దేశ డిజిటల్ రూపాంతరణకు బలమైన పునాది వేసిందని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. పౌరులకు సులభంగా, పారదర్శకంగా ప్రభుత్వ సేవలు అందించాలనే లక్ష్యంతో అనేక డిజిటల్ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఏడాది జులై 31 నాటికి ఉమంగ్ వేదికపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన మొత్తం 2,575 సేవలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు.అదే విధంగా డిజిలాకర్‌లో కేంద్రం, రాష్ట్రాల పరిధిలోని 5,437 రకాల డాక్యుమెంట్లు, సేవలు అందుబాటులో ఉన్నాయని మంత్రి చెప్పారు. విద్య, రవాణా, ఆరోగ్యం, పౌర సేవలు, గుర్తింపు పత్రాలు తదితర అనేక సేవలను డిజిటల్ రూపంలో పొందే అవకాశం కల్పించడం ద్వారా ప్రజల సమయం, ఖర్చు ఆదా అవుతోందన్నారు.గ్రామీణ, మారుమూల ప్రాంతాలకు కూడా డిజిటల్ సేవలు చేరవేసేందుకు కామన్ సర్వీస్ సెంటర్ల నెట్‌వర్క్‌ను విస్తరించినట్లు తెలిపారు. 2026 జూన్ 30 నాటికి దేశవ్యాప్తంగా 4,07,122 కామన్ సర్వీస్ సెంటర్లు పనిచేస్తున్నాయని, వీటిలో 70,069 కేంద్రాలను మహిళా పారిశ్రామికవేత్తలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. ఈ కేంద్రాల ద్వారా బ్యాంకింగ్, బీమా, పింఛను, ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరుతున్నాయని చెప్పారు. ఉమంగ్, డిజిలాకర్ ప్లాట్‌ఫామ్‌లను ఆధార్, ఈ–సైన్, ఏపీఐ సేతు వంటి డిజిటల్ పబ్లిక్ మౌలిక వసతులతో అనుసంధానించామని మంత్రి తెలిపారు. దీనివల్ల సురక్షితమైన, కాగితరహిత సేవలు అందించడం సాధ్యమవుతోందన్నారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లకుండానే మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్స్ ద్వారా ఎక్కడి నుంచైనా సేవలు పొందగలుగుతున్నారని, డిజిటల్ ఇండియా లక్ష్యాల సాధనలో ఇది కీలక ముందడుగని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.

# ఉపాధ్యాయుడిగా మారిన కలెక్టర్

మెదటి పేజీ తరువాయి



ప్రోత్సహిస్తూ పాఠ్యాంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా బోధించారు. విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను దగ్గరుండి పరిశీలించిన కలెక్టర్, ఇంగ్లిష్ భాషపై ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని సూచించారు. చదువుపై మరింత దృష్టి సారించి భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని ప్రోత్సహించారు.ఈ సందర్భంగా విద్యార్థినులకు బహుమతులు అందజేసిన భవేష్ మిశ్రా, క్రమశిక్షణతో చదువుకుంటే జీవితంలో మంచి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యాసంస్థల పర్యవేక్షణతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న కలెక్టర్, నాణ్యమైన విద్య అందించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థులతో నేరుగా మమేకమై పాఠాలు బోధించడం ద్వారా విద్య పట్ల తన నిబద్ధతను మరోసారి చాటుకున్నారు. కలెక్టర్ సందర్శనతో విద్యార్థినులు ఉత్సాహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారి స్వయంగా తరగతి గదిలోకి వచ్చి పాఠం బోధించడం తమకు మరింత ప్రేరణనిచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆగస్టు 31న మాలల చలో సెక్రటేరియట్



మనప్రజాప్రతినిధి//చేర్యాల,జనగామ:జనగామ నియోజకవర్గం.చేర్యాల పట్టణ కేంద్రంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ మాట్లాడుతూ,ఎస్సీ వర్గీకరణ అనంతరము గ్రూప్ మూడు లో ఉన్న మాల దాని అనుబంధ ఇరవై ఐదు కులాలకు విద్య,ఉద్యోగాలలో ప్రమోషన్లలో తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మాలల భవిష్యత్తును నాశనం చేస్తున్నాడని అన్నారు.ఎస్సీ రోస్టర్ విధానం వలన మాల విద్యార్థులకు తీవ్ర అన్యాయము జరుగుతుందని,ఇప్పటివరకు ప్రకటించిన పద్నాలుగు జాబ్ నోటిఫికేషన్ లో ఎస్సీ గ్రూపు మూడు లోని మాల అనుబంధ కులాల విద్యార్థులకు ఒక పోస్టు కూడా రావడం లేదని అన్నారు.ఇది ప్రజా ప్రభుత్వం కాదు మాలల వ్యతిరేక ప్రభుత్వము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఈ నిరంకుశ విధానాలను తెలుడానికి మాలల విద్య,ఉద్యోగ,అవకాశాలను గండి కొడుతున్న సందర్భంగా ఈ నెల ఆగస్టు 31న సెక్రటేరియట్ ముట్టడికి ముట్టడికి మాలలు అధిక సంఖ్యలో రావాలని కోరారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహార కార్యక్రమం




నేరేడుచర్ల:మన ప్రజాప్రతినిధి దినపత్రిక )లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో 14వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ శ్రీమతి సరికొప్పుల విజయలక్ష్మి నాగేశ్వరరావు గారి పుట్టినరోజు సందర్భంగా ఈరోజు అల్పాహార కార్యక్రమాన్ని నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు షేక్ యూసఫ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 200 నుంచి 300 మంది ప్రజలకు అల్పాహారం అందించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ సరికొప్పుల విజయలక్ష్మి నాగేశ్వరరావు మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుంటుందని, తన పుట్టినరోజు సందర్భంగా ఇంతమంది ప్రజలకు అల్పాహారం అందించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను లయన్స్ క్లబ్ సభ్యులు మరింత ప్రోత్సహిస్తూ కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్లు బట్టు మధు, చల్ల ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సరికొప్పుల నాగేశ్వరరావు, కోశాధికారి సైదులు నాయక్, ఉపాధ్యక్షులు గుండ సత్యనారాయణ, బాల వెంకటేశ్వర్లు, +మీ కోఆర్డినేటర్ చిత్ర విశ్వనాథ్, అడ్వైజర్ కొప్పున లక్ష్మీనారాయణ గౌడ్, సభ్యులు శ్రీనివాసరావు, గంధం శావయ్య, కొనతం ఆదిరెడ్డి, రూపవతి, బాలు, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు

# కార్మిక హక్కుల సాధనకై పోరుబాట.. ఈనెల 17న బిఎంఎస్ ధర్నా



సదాశివపేట మండల్ రిపోర్టర్ ఆగష్టు 12(మన ప్రజాప్రతినిధి):కార్మికుల హక్కుల పరిరక్షణ మరియు వారి సంక్షేమమే ధ్యేయంగా భారతీయ మజ్దూర్ సంఘ్ (బి ఎం స్ ) నిరంతరం పోరాడుతుందని బి.ఎమ్.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి నర్సింలు పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కార్యాలయంలో మాట్లాడుతూ శ్రమజీవుల సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా బిఎంఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 17న అన్ని జిల్లా కేంద్రాల్లో భారీ నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నామని తెలిపారు పెరిగిన జీవన వ్యయం, ద్రవ్యోల్బణానికి అనుగుణంగా కార్మికుల వేతనాలు, పెన్షన్లు మరియు ఇతర సౌకర్యాలను మెరుగుపరచడానికి 2026 సంవత్సరానికి గాను బిఎంస్ రూపకల్పన చేసిన 18 ముఖ్య డిమాండ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.బుధవారం నాడు నంది కంది బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో ల్ టీ డి . లో ధర్నా కర్ర పత్రం ను ఆవిష్కరించారు అనంతరం కుమ్మరి నర్సింలు మాట్లాడుతూ, కార్మిక రంగాన్ని బలోపేతం చేసేందుకు కింద పేర్కొన్న ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు:వేతన పరిమితులు & పెన్షన్ పెంపు: ఈ స్ ఐ సి వేతన పరిమితిని నెలకు రూ. 42,000కు, ఈ పి ఫ్ పరిమితిని రూ. 30,000కు పెంచాలి. అలాగే ఈ పి ఫ్ కనీస పెన్షన్‌ను రూ. 1,000 నుండి రూ. 7,500కు పెంచి, డి ఏ సౌకర్యం మరియు పూర్తిస్థాయి వైద్య సౌకర్యాలు కల్పించాలి.కనీస వేతనం రూ. 30,000: పెరుగుతున్న ధరలకు అనుగుణంగా దేశవ్యాప్తంగా కనీస వేతనాన్ని నెలకు రూ. 30,000గా నిర్ణయించాలి.పాత పెన్షన్ (ఓ పి స్ ) పునరుద్ధరణ: ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ జీవితానికి భద్రతనిచ్చే పాత పెన్షన్ విధానాన్ని (ఓ పి స్ ) వెంటనే పునరుద్ధరించాలి.సమాన పనికి సమాన వేతనం: కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కాంట్రాక్ట్ కార్మికులకు రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనం చెల్లించాలి.ఉద్యోగ భద్రత & రెగ్యులరైజేషన్: పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న జి డి స్ లను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి. గ్రాట్యుటీ గరిష్ట పరిమితిని రూ. 20 లక్షల నుండి రూ. 40 లక్షలకు పెంచాలి.రక్షణ & ప్రత్యేక సంక్షేమం: బ్యాంక్ ఉద్యోగులకు వారానికి 5 రోజుల పనిదినాలు అమలు చేయాలి. అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కనీస వేతనం మరియు పెన్షన్ కల్పించాలి. గిగ్ వర్కర్స్ (స్విగ్గీ, జొమాటో, ఓలా, ఉబర్ ), హమాలీలు మరియు దినసరి కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలి.కార్మిక వ్యతిరేక విధానాలను, నూతన లేబర్ కోడ్ లో సవరణలు తక్షణమే చేపట్టి కార్మిక చట్టాలను ఉల్లంఘించే యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వాలు స్పందించలని బి.ఎమ్.ఎస్ ఆధ్వర్యంలో కార్మికులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కుమ్మరి నర్సింలు హెచ్చరించారు.ఇట్లు,కుమ్మరి నర్సింలు జిల్లా ఉపాధ్యక్షులు భారతీయ మజ్దూర్ సంఘ్ (బి ఎం స్ ) సంగారెడ్డి జిల్లా.

# చేర్యాల పట్టణంలో హర్గర్ తిరంగా అభియాన్ కార్యక్రమం



మనప్రజాప్రతినిధి// దినపత్రిక,చేర్యాల, జనగామ:జనగామ నియోజకవర్గం.హర్గర్ తీరంగ అభియాన్ లో భాగంగా భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ, పిలుపుమేరకు చేర్యాల బిజెపి మండల అధ్యక్షుడు వడ్లకొండ సంజీవులు గౌడ్, ఆధ్వర్యంలో ఘనంగా తీరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బల్ల శ్రీనివాస్,హాజరై మాట్లాడుతూ నరేంద్ర మోడీ,ఇచ్చిన పిలుపుమేరకు ప్రతి ఇంటింటిపై జాతీయ జెండా ఎగరేసి మన దేశ ఐక్యమత్యాన్ని ఇతర దేశాలకు చాటాలని అన్నారు.మన త్రివర్ణ పతాకాన్ని గర్వంగా చేతబట్టి ముందుకు సాగుతున్న ప్రతిక్షణం స్వాతంత్ర సమరయోధులు వీర జవాన్ల అపర త్యాగాలను స్మరించుకోవాలి అని వారి ధైర్యం అంకితభావం దేశ సేవ వలన నేడు మన దేశం ప్రపంచ దేశాల ముందు గర్వించే స్థాయికి ఎదిగిందని . గౌరవ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,నాయకత్వంలో భారత్ నూతన ఆత్మవిశ్వాసంతో మరింత ముందుకు బలంగా కొనసాగుతుందని నేడు భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించి వికసిద్భారత్ లక్ష్యంగా పురోగమిస్తుందని అన్నారు.త్రివర్ణ పతాకాన్ని గర్వంతో గౌరవంతో మర్యాదతో చేతబట్టడమే కాదు దాని స్ఫూర్తిని మన హృదయాల్లో నిత్యం నిలుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర్రా మహేందర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి కాశెట్టి పాండు,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు,మన్నె సత్య వర్ధన్,ముచ్చంతల సిద్ధారెడ్డి,మండల ఉపాధ్యక్షుడు బయ్యారపు యాదగిరి,పట్టన ప్రదాన కార్యదర్శి మనీశ్,కొట్టే చంద్రమౌళి,బీజేవైఎం నాయకులు మనోజ్ కుమార్,ప్రవీణ్,సాయి,వివిధ కళాశాలల,విద్యార్థులతోపాటు,నాయకులు, కార్యకర్తలు,యువకులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ధరల పెరుగుదలను అరికట్టలేని ప్రధాని మోదీ రాజీనామా చేయాలి




సదాశివపేట మండల రిపోర్ట్ ఆగష్టు12//(మన ప్రజా ప్రతినిధి ):ప్రజల కోసం... ప్రజలతో కలిసి... ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సిపిఐ ప్రచార యాత్ర లో భాగంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ సమితి పిలుపు మేరకు ఆగస్టు 6 నుండి 14వ తేదీ వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార ప్రచార యాత్రను బుధవారం ఉదయం సదాశివపేట పట్టణ లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం తాజుద్దీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విమర్శిస్తూ, పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, రైతు-కూలీల సమస్యలు, విద్యా - వైద్యం పేదలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈవీఎంల ద్వారా కాకుండా బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు, ఎన్నికల్లో ధన ప్రభావాన్ని ప్రలోభాలను అరికట్టి స్వచ్ఛమైన ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థుల ఖర్చులను ప్రభుత్వమే భరించాలని అన్నార. ప్రస్తుతం ఉన్న ప్రచార విధానాన్ని మారుస్తూ ప్రచారాన్ని కేవలం ప్రసార మాధ్యమాల ద్వారా చేయుటకు చట్ట సవరణ చేయాలని డిమాండ్ చేశారు. దేశ పరిపాలన వ్యవస్థలో మార్పు రావాలని సెప్టెంబర్ 1న ఛలో ఢిల్లీ కార్యక్రమానికి వేలాది మంది పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ షఫీ ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎష్ట శంకరప్ప పాండు.సాదిక్ అలీ.ముస్తాఫా. యాక్యూబ్ శ్రీనివాస్ నాయక్. పూలమ్మ ఎం.గంగమ్మ టీ బుజమ్మ.దేవి. బిపాషా. రాజమ్మ. రహిమా. రఫీ. దుర్గమ్మ.తదితరులు పాల్గొన్నారు,

# రాజకీయ డ్రామాలు వద్దు... నెమలికొండ వేణుమాధవ్ సంగారెడ్డి



సదాశివపేట మండల్ రిపోర్టర్ ఆగష్టు 12 //(మన ప్రజా ప్రతినిధి) : జిల్లాలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు రాజకీయ డ్రామాలు మానుకోవాలని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి నెమలికొండ వేణుమాధవ్ సూచించారు. మంగళవారం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకుడు శంకర్ నాయక్ లతో కలిసి ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి హరీష్ రావు పై జగ్గారెడ్డి పై సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ ఆరోపణలు విడ్డూరంగా ఉన్నాయన్నారు. గత మూడు దశాబ్దాలుగా సంగారెడ్డి సదాశివపేట ప్రాంతంలో చింతా ప్రభాకర్ జగ్గారెడ్డిలు మున్సిపల్ చైర్మన్గా శాసనసభ్యులు గా అధికారాన్ని పంచుకున్నారన్నారు. గడచిన 30 ఏళ్లుగా ప్రజా సమస్యలు పక్కనపెట్టి వ్యక్తిగత ఆస్తులను పెంచుకోవడంపైనే దృష్టి పెట్టారని విమర్శించారు ప్రభుత్వ భూములకు కబ్జాలు అధికార దుర్వినియోగం తప్ప ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. పోతిరెడ్డిపల్లి లో బస్టాండ్ సదాశివపేటలో సబ్ కోర్టు లాంటి అనేక అంశాలు తీరని కోరికలుగా మిగిలాయి అన్నారు జిల్లాలో ఉన్న జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాలు విపరీతంగా పెరుగుతున్నాయన్నారు వందలాదిమంది రోడ్డుల రోడ్డు ప్రమాదాల ప్రమాదాల్లో మరణిస్తున్నారని వేలాదిమంది క్షతగాత్రులు అవుతున్నారని అన్నారు. జాతీయ రహదారులు అభివృద్ధికి సూచికగా ఉండాలి తప్ప నరకానికి మార్గంగా ఉండొద్దని పేర్కొన్నారు నేషనల్ అథారిటీ జాతీయ రహదారి అంశంలో పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారు అన్నారు. ప్రమాద సూచికలు లేకుండా సర్వీస్ రోడ్లను ఏర్పాటు చేయకుండా యూటర్న్ ల వద్ద హైమాస్ లైట్ లు ఏర్పాటు చేయకుండా ప్రజల ప్రాణాలను గాలికి వదిలేస్తున్నారన్నారు ప్రభుత్వం వెంటనే అత్యవసరంగా సంగారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాలపై సమీక్ష జరపాలన్నారు సంవత్సరాల కాలంగా టోల్ ట్యాక్స్ వసూలు చేస్తున్నప్పటికీ అధ్వాన్నమైన రోడ్లు వసతుల కల్పన లోపం కనబడుతుంది అన్నారు.ఈ నెల 15న ముఖ్యమంత్రి పర్యటన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా మంజీరా జలాలు సంగారెడ్డి జిల్లా ప్రజలకు దక్కాలని డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా ప్రజలకు తాగునీరు దక్కకుండా హైదరాబాద్ ప్రాంతానికి మంజీరా జరాల్ తరలిస్తే జిల్లా ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా మంజీరా జరాల మంజీరా జరాలపై స్పష్టత ఇవ్వాలని వేణుమాధవ్ డిమాండ్ చేశారు. గడిచిన దశాబ్దాలగా సంగారెడ్డి ప్రాంతానికి జగ్గారెడ్డి చింత ప్రభాకర్ చేసింది తక్కువ చెప్పుకున్నది ఎక్కువ అని ఎద్దేవా చేశారు సంగారెడ్డి జహీరాబాద్,ఆందోల్, సదాశిపేట మున్సిపాలిటీలో డంపింగ్ యార్డ్ ట్రీట్మెంట్ ప్లాట్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.డంపింగ్ యార్డ్ లో డంపింగ్ యార్డ్ లో ప్రమాణాలు పాటించక రీ ట్రీట్మెంట్ ప్లాన్స్ లేక క్యాన్సర్ రోగానికి కారణం అవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో డంపింగ్ యార్డ్ లోని కాలుష్యం కాలుష్యం అంతా దగ్గర్లో ఉన్న చెరువుల ద్వారా మంజీరా నదిలో కలవడం జిల్లా ప్రజల అనారోగ్యానికి కారణమవుతున్నదని పేర్కొన్నారు రానున్న రోజుల్లో తెలంగాణ రక్షణ సేన కవిత గారి నాయకత్వంలో జిల్లాలో గ్రామ గ్రామాన ప్రజల గొంతుకగా నిలుస్తామని ప్రజా సమస్యలపై ఆందోళన నిర్వహిస్తామని వేణుమాధవ్ పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ సంగారెడ్డి మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఎం శ్రీనివాస్ రెడ్డి జిల్లా టిఆర్ఎస్ నాయకులు శంకర్ నాయక్ బసవరాజ్ నర్సింలు యశ్వంత్ విశాల్ తదితరులు పాల్గొన్నారు



# శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఆదాయం



మనప్రజాప్రతినిధి న్యూస్ ప్రతినిధి కృష్ణ ఆగస్టు 12: తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం ఊట్లవారిపల్లి సమీపంలో ఆనందగిరి పై వెలసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి 78వ ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు ఆగస్టు 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఘనంగా నిర్వహించారు.ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదాయ వివరాలు ప్రత్యేక దర్శనం టికెట్లు రూ.4,41,900.హారతి ద్వారా రూ.81,850.అర్చన టికెట్లు రూ.75,800.కావడిటికెట్లు రూ.74,540.తలనీలాలు రూ.46,325.తాత్కాలిక హుండీలు రూ.7,30,003.శాశ్వత హుండీలు ద్వారా రూ.9,24,018.తలనీలాల వేలం ద్వారా రూ.2,76,000 కలిపి వీటి ద్వారా మొత్తం ఆదాయం రూ.26,50,436 రూపాయలు వచ్చిందని శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం ఈవో ఎస్.యువరాణి తెలిపారు.

## ముప్పవరపు వెంకటేశ్వరరావు శ్రీమతి ఆదిలక్ష్మి, ఎం వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# ఉచిత నేత్ర శిబిరం...



మన ప్రజా ప్రతినిధి న్యూస్ ప్రతినిధి కృష్ణ ఆగస్టు 12 తిరుపతి జిల్లా వాకాడు మండల పరిధిలో కొండాపురంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం.కొండాపురం వడ్డీ,పాలెం.,కొండాపురం పంచాయతీ పరిధిలోని కొండాపురం ఆఫ్ వడ్డీ పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద బుధవారం కోట మండలం, చందోడు గ్రామానికి చెందిన విద్యా ప్రదాత స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు శ్రీమతి ఆదిలక్ష్మి గార్ల పేరిట ఏర్పాటైన ఎం వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఎంవి రావు ఫౌండేషన్ కార్యదర్శి ముప్పవరపు విజయలక్ష్మి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో కొండాపురం పంచాయతీ పరిధిలోని గ్రామస్తులందరూ ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరంలో కోట పట్టణానికి చెందిన రమేష్ ఐ కేర్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ వి రమేష్ బాబు నేత్ర సమస్యలతో బాధపడే వారిని అందరిని కంప్యూటర్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి వారిలో దృష్టిలోపం ఉన్నవారికి అతి తక్కువ ధరకు కంటి అద్దాలు, అదేవిధంగా కంటిలో శుక్లాలుఉన్నవారికి తిరుపతి వాసన్ ఐ కేర్ నందు ఉచితంగా కంటి ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ తెలిపారు. ఈ శిబిరంతో ఎంవి రావు ఫౌండేషన్ ఇప్పటివరకు 11 670 సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు లీలా మోహన్ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం వీరవ ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలామోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం విజయలక్ష్మి, మోహన్ నాయుడు, మాజీ సర్పంచ్ సీనయ్య, ప్రధానోపాధ్యాయిని ఏ శ్రావణ కుమారి, అంగన్వాడి ఉపాధ్యాయులు సాయమ్మ కే రత్నమ్మ గ్రామస్తులు చిన్నారులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్‌గా సలీం నియామకం



రాజన్నసిరిసిల్లఆగష్టు, 12రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీలో అంకితభావంతో సేవలు అందించిన సామాన్య కార్యకర్త అబ్దుల్ సలీంకు పార్టీలో సముచిత స్థానం దక్కింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) రాష్ట్ర మైనార్టీ చైర్మన్ మహమ్మద్ ఇర్ఫాన్ అలీ ఆమోదంతో, అబ్దుల్ సలీం జిల్లా కాంగ్రెస్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో, జిల్లా మైనార్టీ కమిటీ చైర్మన్ షేక్ రియాజ్ చేతుల మీదుగా సలీం నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా నూతన వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ సలీం మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. మైనార్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ మరియు పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడానికి అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు. అలాగే, రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి శ్రమిస్తానని స్పష్టం చేశారు.తన నియామకానికి సహకరించిన వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుసేని, రాష్ట్ర అధికార ప్రతినిధి ఉమేష్ రావు, డిసిసి ప్రెసిడెంట్ సంగితం శ్రీనివాస్ (శీనన్న), జిల్లా నియోజకవర్గ ఇన్చార్జ్ కె.కె. మహేందర్ రెడ్డి, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు మరియు మైనార్టీ కమిటీ చైర్మన్ షేక్ రియాజ్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కలీం, ముస్తఫా, పర్వేస్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చుంచనకోట గ్రామంలో సిసి కెమెరాలు ప్రారంభించిన అడిషనల్ డిసిపి సుభాష్ చంద్రబోస్






మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. చేర్యాల మండలం,చుంచనకోట గ్రామంలో సిసి టీవీ ( CCTV) కెమెరాలు శాంతిభద్రతల పరిరక్షణకు ఏర్పాటు చేయటం జరిగినది.ఈ కార్యక్రమం గొర్రె శ్రీనివాస్ సర్పంచ్,అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిద్దిపేట జిల్లా ఏఎస్పి సుభాష్ చంద్రబోస్,చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి సీసీ (జజుఎ) కెమెరాలను లాంచనంగా ప్రారంభించడం జరిగినది. చుంచనకోట పరిధిలో ప్రజల భద్రతను మరింత మెరుగుపరిచేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన నేరాల నియంత్రణ సిసి కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలు గణనీయంగా తగ్గుతాయని,ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉన్నామనే భావన కలుగుతుందని వక్తలు తెలిపారు.గ్రామాల ప్రధాన కూడళు ,,రద్దీ ప్రాంతాలు మరియు సమస్యాత్మక ప్రాంతాలలో ఈ కెమెరాలను అమర్చడం ద్వారా ఇరవై నాలుగు గంటలూ నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు.ఏదైనా అవాంఛనీయ సంఘటనలు లేదా దొంగతనాలు జరిగినప్పుడు నిందితులను త్వరితగతిన పట్టుకోవడానికి,ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను గుర్తించడానికి ఈ విజువల్స్ ఎంతగానో ఉపయోగపడతాయని హాజరైన పోలీస్ అధికారులు సూచించారు.స్థానిక వ్యాపారులు ప్రజలు కూడా తమ ఇళ్లు,షాపుల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకుని శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు.గ్రామ రక్షణ కొరకు ఇంత మంచి కార్యక్రమము ఏర్పాటు చేసినందుకు సర్పంచ్ కి అభినందనలు తెలియజేయడం జరిగింది.గ్రామ సర్పంచ్ గొర్రె శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక్క సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానమని వ్యాఖ్యానించారు.మరి సీసీ కెమెరాల కోసం అడగగానే ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ,ఘనంగా దాతలను సన్మానించుకోవడం జరిగినది.ఇప్పుడు మన గ్రామం సీసీటీవీ కెమెరాల పుటేజీ నిఘాలో ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,గ్రామపంచాయతీ పాలకవర్గం,ఉప సర్పంచ్ వట్టిపల్లి ఆగయ్య,వార్డు మెంబరులు మంద వెంకట్ రెడ్డి,వడ్లకొండ వెంకటేశం,శ్రీపతి కమలేష్,శీర్ల శ్రీకాంత్, పోలీసు అధికారులు, స్థానిక పోలీస్ స్టేషన్ చేర్యాల సిఐ.రమేష్ నాయక్,ఎస్ఐ.అపూర్వ రెడ్డి,గ్రామ విపిఓ రంగారెడ్డి,లు మరియు పంచాయతీ కార్యదర్శి రాంబాబు,కారోబార్ రమేష్,గ్రామపంచాయతీ సిబ్బంది,పాల్గొన్నారు.

# నూతన భోజన పథకాన్ని,ప్రారంభించినఎమ్మెల్యే,విజయ్




మన ప్రజా ప్రతినిధి న్యూస్ కృష్ణ ఆగస్టు 12 తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట ఎమ్మెల్యే డా.నెలవల విజయ శ్రీ ని సన్మానించిన టిడిపి నేత పోట్లపూడి రాజేష్,సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీని టిడిపి నేత, ఎస్ జె జ్యువలరీస్ అధినేత పోట్లపూడి రాజేష్ ఘనంగా సన్మానించారు.బుధవారం నాయుడుపేట పట్టణంలోని ప్రభుత్వ,ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన భోజన పథకాన్ని ఎమ్మెల్యే,ప్రారంభించారు.ఈ,సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కి టిడిపి నేత పోట్లపూడి రాజేష్ శాలువా కప్పి ఘనంగాసన్మానించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ పేద రోగులకు భోజన పథకం ను ఎమ్మెల్యే,ప్రారంభించడంఅభినందనీయమని కొనియాడారు.

## ప్రభుత్వ,ఆసుపత్రిలోరోగులకు,పౌష్టికాహారం కూటమి ఇస్తుంది అంటున్న ఎమ్మెల్యే విజయ్



మన ప్రజా ప్రతినిధి న్యూస్ ప్రతినిధి కృష్ణ ఆగస్టు 12 తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్న కూటమి ప్రభుత్వంప్రభుత్వ, ఆసుపత్రుల్లో రోగులకు నాణ్యమైన వైద్యంతో పాటు పౌష్టికాహారం ప్రజారోగ్యానికి ప్రాధాన్య ఇస్తున్న కూటమి ప్రభుత్వ పాలనలో ఆసుపత్రుల్లోరోగులకు, నాణ్యమైన వైద్యంతోపాటు పౌష్టికాహారాన్ని కూటమి ప్రభుత్వం అందిస్తుందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తెలియజేశారు.బుధవారం నాయుడుపేట సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న ఇన్‌పేషెంట్ రోగులకు ఉచిత భోజన వసతిని డా.నెలవల విజయశ్రీ,ప్రారంభించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వారిలో ఎక్కువ మందిసామాన్య,పేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారని, అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన వారికి వైద్య సేవలతో పాటు పౌష్టికరమైన ఆహారంఅందించడం ముఖ్యమని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న ఇన్‌పేషెంట్లకు ఉదయం,అల్పాహారం, మధ్యాహ్నం భోజనం,రాత్రి భోజనం ఉచితంగా అందించే డైట్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని బట్టి వైద్యుల సూచనల మేరకు అవసరమైన ప్రత్యేక ఆహారాన్ని కూడా అందించాలని సూచించారు.మందులు ఎంతముఖ్యమో, రోగి త్వరగా కోలుకోవడానికి పౌష్టికాహారం కూడా అంతే ముఖ్యం అని ఎమ్మెల్యేపేర్కొన్నారు.ప్రభుత్వంనిర్దేశించిన నిబంధనలు, మెనూ ప్రకారం రోగులకు నాణ్యమైన, పరిశుభ్రమైన,పౌష్టికమైన భోజనాన్ని సకాలంలోఅందించాలని సంబంధిత నిర్వాహకులకు సూచించారు. ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది భోజనం నాణ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కోరారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేద ప్రజలకు మెరుగైన వైద్యం,మందులు, పరీక్షలు,భోజనం,అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలుతీసుకుంటోందన్నారు.సూళ్లూరుపేట నియోజకవర్గంలోని ప్రభుత్వ,వైద్యశాలల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ రఫీ,పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి అవధానం సుధీర్,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు జివిఆర్ నాయుడు,సంపూర్ణమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు నానబాల సుబ్బారావు,నిత్యా కృష్ణారెడ్డి,కాపులురు చక్రపాణి,పలుకూరు ముత్యాలయ్య,మొండెం బాబు బల్లి ముత్యాలయ్య,గోను బాబు,ఇమ్మడిశెట్టి వెంకటేశ్వర్లు, వాకిరి వెంకటేశ్వర్లు,పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులుపాల్గొన్నారు.

# నవభారత నిర్మాణం యువకుల చేతుల్లో ఉంది తెలంగాణ అంబేద్కర్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు సావనపెల్లి రాకేష్



మన ప్రజాప్రతినిధి/ మనకొండూరు తేదీ 12 ఆగస్టు :ఇల్లంతకుంట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు సావనపెల్లి రాకేష్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువకుల చేతుల్లోనే ఉంది, అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలుస్తూ దేశ గౌరవాన్ని ఖ్యాతిని పెంపొందించే క్రమంలో యువత కృషి చేయాలనీ అన్నారు. నేడు స్మార్ట్ ఫోన్, ఇంటర్నెట్ ప్రతి ఒక్కరి చేతుల్లో ఉన్నాయి, సాంకేతికతను నైపుణ్యాల అభివృద్ధి కి వాడుకోవాలి కానీ సోషల్ మీడియా వ్యామోహం లో పడి విలువైన సమయాన్ని, జీవితాన్ని వృధా చేసుకోకూడదు, సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు, దురదృష్టవశాత్తు కొంతమంది యువకులు నేడు డ్రగ్స్ మద్యం,దూమపానం వంటి చెడు అలవాట్లకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు తల్లిదండ్రులు కలలుగన్న ఆశలను నిర్వీర్యం చేస్తున్నారు,శరీరక, మానసిక ఆరోగ్యం పై అవగాహన పెంచుకొని వ్యసనాలకు నో.. చెప్పే దైర్యం యువతకు ఉండాలి.ఓటు హక్కు వినియోగం పర్యావరణ పరిరక్షణ, చట్టాల పట్ల గౌరవం కలిగి ఉండటం ప్రతి యువకుడి బాధ్యత మహనీయులు కలలుగన్న నవ భారత నిర్మాణం యువత చేతుల్లోనే ఉందని అన్నారు.

# మృతుల కుటుంబాలకు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పరామర్శ





మనప్రజాప్రతినిధి న్యూస్ ప్రతినిధి కృష్ణ ఆగస్టు 12: తిరుపతి జిల్లా పాకాల మండలంలో ఇటీవల మృతి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల కుటుంబ సభ్యులను రాష్ట్ర వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పరామర్శించారు.చెన్ను గారిపల్లి పంచాయతీ వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాకాల పూర్ణ చంద్ర తండ్రి పాకాల కృష్ణయ్య దశదిన కర్మక్రియలకు బుధవారం హర్షిత్‌రెడ్డి హాజరయ్యారు. కృష్ణయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆ కుటుంబానికి అండగా ఉంటారని భరోసా ఇచ్చారు.అలాగే దామల చెరువు పంచాయతీ కేశవ హరిజన వాడకు చెందిన రాజ శేఖర్ తండ్రి గుండె కాయల మునిరత్నం మృతికి హర్షిత్ రెడ్డి సంతాపం తెలిపారు. దశ దిన కర్మ క్రియలకు హాజరై మునిరత్నం చిత్ర పటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమాల్లో పాకాల మడలంకు చెందన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రంథాలయ పితామహులు పద్మశ్రీ రంగనాథం జయంతి వేడుకలు




మనప్రజాప్రతినిధి//నువ్వు ప్రతినిధి కృష్ణ ఆగస్టు 12:తిరుపతి జిల్లా పూతలపట్టు గ్రంథాలయంలో బుధవారం గ్రంథాలయ శాస్త్ర పితామహులు పద్మశ్రీ ఎస్ఆర్ రంగనాథం గారి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అదేవిధంగా గ్రంథాలయ అధికారుల దినోత్సవం వేడుకలు కూడా జరిగాయి. జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు నాథముని మాట్లాడుతూ . గ్రంథాలయం అనేది పుస్తకాల నిలయం మాత్రమే కాదు అది ఒక జీవన విధానం అని అది మనిషిని మలిచే మహత్తర శక్తి ఉందనికొనియాడారు. గ్రంథాలయ అధికారి తాళ్ల రవీంద్రబాబు మాట్లాడుతూ పద్మశ్రీ గ్రంథాలయ పితామహులు ఎస్ఆర్ రంగనాథం గారు పంచ సూత్రాలను ప్రవేశపెట్టారన్నారు. గ్రంథాలయాలు మనిషిని సమగ్రమనిషిగా తీర్చిదిద్దే జ్ఞానాలయాలు. అక్షర ప్రపంచానికి దారి చూపే మార్గదర్శకాలు. పుస్తకాల నిధిని కాపాడే జ్ఞానాభాండా దారాలు రక్షకులు సమాజ చైతన్యంలో కీలకపాత్ర పోషించిన గ్రంథాలయాధికారుల దినోత్సవం ఘనంగా జరపడమైనది.విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయంతి వేడుకలు ఘనంగా జరపడమైనది. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కలిసి గ్రంథాలయాధికారి తాళ్ల రవీంద్ర బాబును శాలువతో సన్మానించడం జరిగినది.

# మొక్కలు నాటిన జడ్జి పి.పూర్ణిమ దేవి



మనప్రజాప్రతినిధి న్యూస్ ప్రతినిధి కృష్ణ ఆగస్టు 12: తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో పాకాల మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్,పాకాల జూనియర్ సివిల్ కోర్టు జడ్జి పి.పూర్ణిమ దేవి ఆధ్వర్యంలో కమిటీ సభ్యుల సమక్షంలో మంగళవారం మొక్కలను నాటారు.వర్షాకాల మొక్కల పెంపకం కార్యక్రమంలో భాగంగా పాకాల పోలీస్ స్టేషన్ ఆవరణలో సీ.ఐ టి.చిన్న గోవిందు ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.వర్షాకాలంలో నిర్వహించే భారీవృక్షారోపణ కార్యక్రమాన్నే రుతుపవన మొక్కల పెంపకం కార్యక్రమం అని,ఈ కాలంలో నేలలో అధిక తేమ,వెచ్చని ఉష్ణోగ్రతలు ఉండటం వల్ల మొక్కలు వేగంగా పెరిగి,మనుగడ సాగించడానికి సహాయపడతాయని పేర్కొన్నారు.పాకాల జూనియర్ సివిల్ కోర్టు,పాకాల పోలీస్ స్టేషన్ ఆవరణలో కలిపి 150 మొక్కలు నాటామని తెలిపారు.పర్యావరణ పరిరక్షణ మరియు పచ్చదనం పెంపొందించడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో కోర్టు సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట ఫ్యాక్స్ చైర్మన్ గా ఉట్కూరు వెంకటరమణ రెడ్డి నియామకం



మన ప్రజాప్రతినిధి/ మనకొండూరు తేదీ 12 ఆగస్టు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా ఉట్కూరు వెంకటరమణారెడ్డి ఇల్లంతకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ( ఫ్యాక్స్) చైర్మన్ గా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఉట్కురి వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ గతంలో సెస్ డైరెక్టర్ గా గెలుపొంది సెస్ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారు. మండలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా తన వంతుగా కృషి చేశాను. మండల ప్రజా పరిషత్ (ఎంపీపీగా) బాధ్యతలు స్వీకరించి మండలంలోని అనేక సమస్యలను పరిష్కరించి నా వంతు కృషి చేశాను. అదేవిధంగా రైతుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను.ఫ్యాక్స్ చైర్మన్ గా నియమించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మానకొండూరు అసెంబ్లీ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు

# శ్రీకాళహస్తి టౌన్‌లో పోలీస్ హెడ్ కానిస్టేబుల్‌పై దాడికి యత్నించిన ఇద్దరు యువకుల అరెస్ట్



మన ప్రజా ప్రతినిధి హౌస్ రిపోర్టర్ కృష్ణ ఆగస్టు 12 తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి:పోలీస్ హెడ్ కానిస్టేబుల్‌పై దాడి చేసి, కత్తితో పొడిచేందుకు యత్నించిన ఘటన.ప్రధాన నిందితుడు అచ్చి శ్రీనివాసులు అరెస్ట్; నేరానికి ఉపయోగించిన కత్తి స్వాధీనంమరో నిందితుడు సముద్రాల జితేంద్ర కుమార్ కూడా అరెస్ట్,తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలతోదర్యాప్తు.తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి టౌన్‌లో పోలీస్ హెడ్ కానిస్టేబుల్‌పై దాడి చేసి, కత్తితో పొడిచేందుకు యత్నించిన ఇద్దరు యువకులను శ్రీకాళహస్తి × టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు.11.08.2026వ తేదీ సాయంత్రం సుమారు 04:45 గంటల సమయంలో శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ నుంచి 112కు కాల్ రావడంతో, ఒక వ్యక్తి తన ల్యాప్‌టాప్ రైల్వే స్టేషన్‌లో దొంగతనానికి గురైనట్లుసమాచారం ఇచ్చాడు. సదరు కాలర్‌నుకలిసేందుకు శ్రీకాళహస్తి × టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ ఎజ-789 ఖ. రమణయ్య మోటార్ బైక్‌పై రైల్వే స్టేషన్ వైపు వెళ్తుండగా, రైల్వే స్టేషన్‌కు ఎదురుగా తిరుపతిశ్రీకాళహస్తి ప్రధాన రహదారిపై హ్యాపీ కిచెన్ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ప్రమాదానికి గురై, సంబంధిత వ్యక్తులు గొడవ పడుతున్నట్లు గమనించారు.ఈ క్రమంలోప్రమాదంలో గాయపడిన దంపతుల్లో బుజ్జమ్మ ఔ/శీ మునిచంద్ర అనే మహిళను ఆమె భర్త సహాయంతో ఆటోలో ఎక్కించి చికిత్స నిమిత్తం ఆసుపత్రికిపంపించారు. అనంతరం ప్రమాదానికి గురైన స్కూటీ (పెప్) బండి నంబంY AP 03 CG 7137 రోడ్డుకు అడ్డంగా ఉండటంతో ట్రాఫిక్‌కుఅంతరాయం కలుగుతున్న నేపథ్యంలో దానిని పక్కకు పెట్టించి, దాని తాళాలను హెడ్ కానిస్టేబుల్ తీసుకున్నారు. అలాగే సదరు బండి డ్రైవర్‌ను పోలీస్ స్టేషన్‌కురావాల్సిందిగా సూచించారు.అంతలో సదరు ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కోపంతో హెడ్ కానిస్టేబుల్ వద్దకు వచ్చి దురుసుగా మాట్లాడటంతో పాటు, ఆయన యూనిఫాం చొక్కాను పట్టుకొని లాగి దౌర్జన్యంగా వ్యవహరిస్తూ దాడికి పాల్పడ్డాడు. అదే సమయంలోూా. శ్రీనివాసులు అనే వ్యక్తి హెడ్ కానిస్టేబుల్‌ను బెదిరిస్తూ, తన నడుము వద్ద ఉన్న కత్తి పౌచ్ నుంచి పిడి బాకును బయటకు తీసి ఆయనపై దాడి చేసి పొడిచేందుకు యత్నించాడు. అయితే హెడ్ కానిస్టేబుల్ తృటిలో తప్పించుకోవడంతో ప్రమాదం తప్పింది.ఈ ఘటనపై ఎజ-789 ఖ. రమణయ్య ఇచ్చిన స్పెషల్ రిపోర్ట్ ఆధారంగా శ్రీకాళహస్తి I టౌన్ పోలీస్ స్టేషన్‌లో Cr.No. 112/2026 ఖ/ూవష. 132, 109(1), 351(2) r/w 3(5) దీచీూ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీఎల్.సుబ్బరాయుడు, ఐపీఎస్., గారు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని, శ్రీకాళహస్తి డీస్పీ శ్రీ కె . నరసింహమూర్తి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి I టౌన్ ఇన్‌స్పెక్టర్ జ. వెంకటేష్, శ్రీకాళహస్తి I టౌన్ సబ్-ఇన్‌స్పెక్టర్ ఎం . రామకృష్ణ మరియు సిబ్బందితో ప్రత్యేక బృందాలనుఏర్పాటు చేసి దర్యాప్తును వేగవంతం చేశారు.దర్యాప్తులో భాగంగా మొదటి నిందితుడు ూా. శ్రీనివాసులను 11.08.2026వ తేదీ రాత్రి 08:00 గంటలకు అరెస్ట్ చేసి, నేరానికి ఉపయోగించిన కత్తిని అతని వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. అలాగే రెండవ నిందితుడు ూ. జితేంద్ర కుమార్‌ను 12.08.2026వ తేదీన అరెస్ట్ చేశారు.నిందితుల వివరాలుఅచ్చి శ్రీనివాసులు, వయస్సు 22 సంవత్సరాలు, తండ్రి పేరు ఏ .రమణయ్య, ఇంటి నం. 8-341, కొత్తపేట, శ్రీకాళహస్తి టౌన్, తిరుపతి జిల్లా. ప్రస్తుతం కొండమిట్ట,శ్రీకాళహస్తి టౌన్, తిరుపతి జిల్లాలో నివాసం. ఇతనిపై శ్రీకాళహస్తి II టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఒక పాత కేసు ఉంది.సముద్రాల జితేంద్ర కుమార్, వయస్సు 20 సంవత్సరాలు, తండ్రి పేరు ముని కుమార్, ఇంటి నం. 6-349, గాంధీ స్ట్రీట్, కైకాల స్ట్రీట్, శ్రీకాళహస్తి టౌన్, తిరుపతి జిల్లా. వృత్తి: B.Tech మూడవ సంవత్సరం విద్యార్థి.పోలీస్ విధుల్లో ఉన్న సిబ్బందిపై దాడి చేయడం, విధులకు ఆటంకంకలిగించడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణించి, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు తెలిపారు.

# పీఆర్సీని వెంటనే అమలు చేయాలి



(మన ప్రజాప్రతినిధి ఆగస్టు 12):దౌల్తాబాద్, ఆగస్టు 12: ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని యుఎస్‌పీసీ సిద్దిపేట జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు సుంచు నరేందర్ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ దశలవారీ పోరాటంలో భాగంగా బుధవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో దౌల్తాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సుంచు నరేందర్ మాట్లాడుతూ పీఆర్సీ గడువు ముగిసి మూడు సంవత్సరాలు దాటినా ప్రభుత్వం జాప్యం చేయడం సరికాదన్నారు. పీఆర్సీని వెంటనే అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలు, ఉపాధ్యాయుల వివిధ రకాల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ రూపొందించి పర్యవేక్షణ పోస్టులను భర్తీ చేయాలని, టీచర్ల ప్రమోషన్లు, బదిలీల షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. నూతన ఆరోగ్య పథకం కోసం గత మూడు నెలలుగా ఉపాధ్యాయుల వేతనాల నుంచి 1.5 శాతం చొప్పున జమ చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఆరోగ్య కార్డులు మంజూరు చేయకపోవడం అన్యాయమన్నారు. వెంటనే ఆరోగ్య పథకానికి సంబంధించిన మార్గదర్శకాలు విడుదల చేసి ఉపాధ్యాయులకు జాప్యం లేకుండా వైద్య సేవలు అందించాలని కోరారు.ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుల సర్దుబాటు చేసే జీవో 25ను సవరించాలని, ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల మూసివేత ఆలోచనలను ప్రభుత్వం విరమించుకోవాలని అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాలను చెల్లించడంతో పాటు వారిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల యూటీఎఫ్ అధ్యక్షులు రవీందర్, టీపీటీఎఫ్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీధర్, జిల్లా కౌన్సిలర్ వెంకటేశం, నాయకులు యాదగిరి, దశరథం, కృష్ణ, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అధికార ప్రతినిధిగా రంగుల శంకర్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా రెండవ సారి నియమించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి రంగుల శంకర్ అన్నారు.ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్ తో పాటు రంగుల శంకర్ నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు తనపై పార్టీ ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఓబీసీ వర్గాల సంక్షేమం కోసం, పార్టీ బలోపేతం కోసం నిబద్ధతతో, అంకితభావంతో పనిచేస్తానని సగర్వంగా తెలియజేస్తున్నానని స్పష్టం చేశారు.

# వేములపల్లి మండల కేంద్రంలో ఫ్లై ఓవర్ నిర్మాణం చేయించండి పుట్టల దినేష్



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక మిర్యాలగూడ ఆగస్టు 12:వేమనపల్లి మండల కేంద్రం అద్దంకి నార్కెట్పల్లి జాతీయ రహదారి పైన ఫ్లై ఓవర్ నిర్మించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో బుధవారం ఆర్డీఓ రమణారెడ్డి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ వేములపల్లి మండల కేంద్రంలో అద్దంకి నార్కెట్పల్లి జాతీయ ప్రధాన రహదారిపై ఫ్లైఓవర్ నిర్మాణం లేదా సర్వీస్ రోడ్ లేకపోవడం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు రహదారి దాటే సమయంలో పాఠశాల విద్యార్థులు వృద్ధులు మరియు స్థానికులు ప్రాణాల మీదకు తెచ్చుకొని రోడ్డు దాటవలసి వస్తుంది సర్వీస్ రోడ్డు ఫ్లై ఓవర్ లేకపోవడం వలన ఇటీవల కాలంలో తరచుగా ఘోర రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి చాలామంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు మరికొందరు తీవ్రంగా గాయపడుతున్నారు గ్రామ ప్రజలందరికీ భద్రతను దృష్టిలో ఉంచుకొని సర్వీస్ రోడ్డు ఫ్లైఓవర్ నిర్మాణం చేయాలని ఆర్డీఓ వినతి పత్రం ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు ఎం సి పి ఎల్ రాష్ట్ర నాయకులు వాస్కుల మట్టయ్య బి .ఎస్.పి మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్టల దినేష్ బి ఎస్.పి నల్గొండ జిల్లా ఈసీ నెంబర్ గాలిబ్ ఏఐఎంఐఎం పార్టీ నల్గొండ జిల్లా కార్యదర్శి ఫారుక్ ఎం సి పి ల్ యకులు పోతుగంటి కాశి తదితరులు పాల్గొన్నారు

# ఆశా వర్కర్ల ఆధ్వర్యంలో ఆషాడ మాస గోరింటాకు మహోత్సవం



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గ :జనగామ నియోజకవర్గం.చేర్యాల పట్టణ కేంద్రంలో ఆశా వర్కర్ల, ఆధ్వర్యంలో ఆషాడ మాస గోరింటాకు మహోత్సవానికి ముఖ్య అతిథులుగా చేర్యాల మున్సిపల్ చైర్మన్ ముస్త్యాల అరుణ,వైస్ చైర్మన్ మేడిశెట్టి ఉమా శ్రీధర్, కౌన్సిలర్లు.కమలాపురం గీతాంజలి,కొమ్ము రాజేశ్వరి,మహమ్మద్ షరీఫా బేగం,హాజరై గోరింటాకు మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఆషాడ మాసంలో ప్రతి మహిళ గోరింటాకు పెట్టుకోవాలని అదేవిధంగా ప్రకృతి ప్రసాదించిన గోరింటాకు ఆరోగ్యరీత్యా చాలా ఉపయోగపడుతుందని వారు ఈ సందర్భంగా చేర్యాల మహిళలకు పిలుపునిచ్చారు.ఆశా వర్కర్లు నిర్వహించిన ఇలాంటి కార్యక్రమం మహిళా సంఘాల వారు కూడా నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చేర్యాల ఆశా వర్కర్లు మరియు కో ఆప్షన్ నెంబర్ యాట.కనకమ్మ,మహిళలు,ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళలకు ఆషాడ మాస శుభాకాంక్షలు తెలియజేశారు.

# జవహర్ నగర్ రాంకీ చెత్త డంపింగ్ యార్డు వల్ల ప్రాకృతిక నియమాల తీవ్ర ఉల్లంఘన -వెంటనే మూసివేయాలి



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ దొంతగాని శాంతి కొటేష్ గౌడ్,డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ డిమాండ్.జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్ అధ్యక్షతన జరిగిన మాజీ కార్పొరేటర్ల సమావేశం.జవహర్ నగర్ జీహెచ్ఎంసీ, కీసర సర్కిల్ వద్ద ఉన్న రాంకీ ఇంటిగ్రేటెడ్ చెత్త డంపింగ్ యార్డు గత 20 ఏళ్లుగా ప్రాకృతిక నియమాలను, పర్యావరణ పరిరక్షణ చట్టాలను తీవ్రంగా ఉల్లంఘిస్తోందని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ దొంతగాని శాంతి కొటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ స్పష్టం చేశారు. అందుకే ప్రజల న్యాయమైన, ప్రజాస్వామికమైన డంపింగ్ యార్డు సమస్యపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు మల్కాజిగిరి ఎం.పి.ఈటేల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి గార్లు సుముఖంగా ఉన్నారని అన్నారు. 2026, ఆగస్టు-12, బుధవారం రోజు, జవహర్ నగర్ జీహెచ్ఎంసీ పరిధిలో గల ప్రగతినగర్, నీలం రాంచంద్రయ్య భవన్ లో డంపింగ్ యార్డు శాశ్వత పరిష్కారానికి జరుగుతున్న సన్నాహక కార్యక్రమంలో బాగంగా జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్ ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన మాజీ ప్రజా ప్రతినిధుల సమావేశంలో మేయర్, డిప్యూటీ మేయర్ డంపింగ్ యార్డు మూసివేత డిమాండ్ ను బలపరిచారు. ప్రజా క్షేత్రంలో మరింత ఉధృతంగా తీసుకెళ్ళేందుకు శుక్రవారం రోజు అనగా14 వ తేదీన మరోసారి కార్పొరేట్ల సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని, జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీలో తమవంతు బాగస్వామ్యం ఉంటుందని స్పష్టం చేశారు. జెండాలు, పార్టీలు, వ్యక్తిగత అభిమానాలకు అతీతంగా జరిగే ప్రజల ఆరోగ్య భద్రత, పర్యావరణ పరిరక్షణ, జీవించే హక్కు కొరకు తమ మద్దతు, సహకారం ఉంటుందని ఆలూరి రాజశేఖర్ సంగీత ప్రకటించారు.భూగర్భ జల కాలుష్యం, సుమారు కోటి యాభై లక్షల మంది విసర్జించే హైదరాబాద్ నుండి తరలి వస్తున్న రోజుకు వేల టన్నుల చెత్త నుండి వచ్చే లీచేట్ నీరు భూమిలోకి ఇంకి, చుట్టుపక్కల నాలుగు మండలాల గ్రామాల ప్రజల బోర్ల నీరు విషపూరితం అయ్యాయని గొడుగు వేణు గుర్తుచేశారు. చెరువులు, కుంటలు, భూగర్భ జలాల నుండి తాగేందుకు ఒక్క చుక్క మంచి నీరు కూడ ఉపయోగ పడని ప్రాంతంగా జవహర్ డంపింగ్ భ్రష్టు పట్టించిందని ఎ.సుబ్రహ్మణ్యం ఆరోపించారు.గాలి కాలుష్యం వలన దుర్గంధం, చెత్త కుళ్లడం వల్ల వెలువడే మీథేన్, అమ్మోనియా వంటి విష వాయువులతో పిల్లలు, వృద్ధులు ఉబ్బసం, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్నారని మేక లలిత యాదవ్ ఎత్తిచూపారు.ప్రకృతి విధ్వంసానికి కారణ భూతమైన రాంకీ సంస్థ వేల ఎకరాల సారవంతమైన భూమిని చెత్త కుప్పగా మారిందని మనోధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. మనుషులు, పక్షులు, జంతువుల ప్రాణాలను తీస్తూ విలువైన, సారవంతమైన నేలను, వ్యవసాయాన్ని పూర్తిగా నాశనమై పోయిందని బింగి సతీష్ గౌడ్ ఆవేదన చెందారు. ప్రజారోగ్య సంక్షోభం, దుర్వాసన, దోమలు, ఈగల వల్ల చర్మవ్యాధులు, క్యాన్సర్ కేసులతో ప్రజలు మానసిక, శారీరిక బాదలను అనుభవిస్తున్నరని కె.సాయికుమార్ తెలియజేశారు.ప్రభుత్వం పర్యావరణ అనుమతులు, ప్రజల అభిప్రాయం లేకుండానే ఈ డంపింగ్ యార్డును విస్తరిస్తోందని, ఇది రాజ్యాంగం ఇచ్చిన పరిశుభ్రమైన వాతావరణంలో జీవించే హక్కుకు పూర్తి విరుద్ధం అని ఆర్.ఎస్. శ్రీనివాస్, పల్లపురవి అన్నారు. ఐ.ఎఫ్.టి.యు. మరియు కోశాధికారి పిశివబాబు, మాజీ ఉపసర్పంచ్, గౌరవ సలహాదారులు ఆర్.నర్సింహా గౌడ్, బీఆర్ఎస్ కొండల్ ముదిరాజ్, ఆలూరి రాజశేఖర్, సిపిఐ తోటపల్లి శంకర్, సిపిఎం శివన్నారాయణ, సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ అనురాధ, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ వి.ప్రవీణ్, పిడిఎం చంద్రమౌళి, పిఓడబ్ల్యూ(విముక్తి) గడిపే సునీత తదితరులుజవహర్ నగర్ రాంకీ డంపింగ్ యార్డును వెంటనే మూసివేయాలని, కలుషితమైన భూమి, నీటిని శుద్ధి చేయడానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని,ప్రభావిత గ్రామాల ప్రజలకు ఉచిత వైద్యం, ప్రత్యామ్నాయ తాగునీరు ఏర్పాటు చేయాలనిచెత్త నిర్వహణకు వికేంద్రీకృత, ప్రాకృతిక పద్ధతులను అమలు చేయాలని పై సమావేశంలో గొంతెత్తి నినదించారు. ప్రకృతిని, ప్రజల ప్రాణాలను కాపాడటమే తమ పోరాట కమిటీ లక్ష్యం అని ప్రజాప్రతినిధుల ముందు స్పష్టం చేశారు.

# ఘనంగా ఏఐఎస్ఎఫ్91వ ఆవిర్భావ దినోత్సవం




నేరేడుచర్ల : మనప్రజా ప్రతినిధి దినపత్రిక )1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో ఉద్భవించిన ఉద్యమ కెరటం ఏఐఎస్ఎఫ్ అని ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు కొమర్రాజు వెంకట్ ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు పరికె భరత్ అన్నారు.. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ... 1936 మొదలుకొని నేటి వరకు పోరాటమే ప్రస్థానంగా ముందుకు సాగుతుందని , విద్యార్థులను ఐక్యం చేసి బ్రిటిష్ వలస పాలకులకు వ్యతిరేకంగా స్వాతంత్ర ఉద్యమాన్ని ముందుండి నడిపించిన ఘన చరిత్ర ఏఐఎస్ఎఫ్ ది అని నాటి స్వాతంత్ర సమరస్ఫూర్తితో, నేటి విద్యార్థుల సమస్యలపై పోరాటంతో రేపటి సమసమాజ స్థాపన కోసం పోరు బాటలో కొనసాగుతున్నది ఏఐఎస్ఎఫ్ అని వారు అన్నారు ఏఐఎస్ఎఫ్ పుట్టుక ఒక చారిత్రాత్మకమైన సంఘటన అని, 1936 ఆగస్టు 12,,,, 13 తేదీలలో లక్నో నగరం లో జరిగిన మొట్టమొదటి మహాసభకు ప్రారంభ ఉపన్యాసం జవహర్ లాల్ నెహ్రూ చేశారని మహమ్మద్ అలీ జిన్నా అధ్యక్షత వహించారని దేశంలోని 11 రాష్ట్రాల నుంచి 200 మంది ప్రతినిధులు హాజరయ్యారని రవీంద్రనాథ్ ఠాగూర్ తేజ్ బహదూర్ సందేశాలు పంపించారని ఈ సంఘం యొక్క సిద్ధాంతాలను పిసి జోషి జవహర్ లాల్ నెహ్రూ సుభాష్ చంద్రబోస్ రూపొందించారని వారు తెలియజేశారు. శాంతి,అభ్యుదయం, చదువుతూ పోరాడు, చదువుకై పోరాడు అనే నినాదంతో శాస్త్రీయ విద్యా విధానం కోసం విద్యారశీగానికి పాలకులు బడ్జెట్లో నిధులు కేటాయించాలని ఉద్యమించి దేశవ్యాప్తంగా హాస్టళ్ల రూపకల్పనలో ప్రధాన పాత్ర పోషించి విద్యారంగానికి ఎనలేని సేవలు చేసిన ఘనత ఏఐఎస్ఎఫ్ ది అన్నారు కార్యక్రమంలో ఊటుకూరి బాలాజీ నన్నెపంగ సాత్విక్ గంధ్ర సైదులు అమరారపు హర్షిత్ దుగ్గి కార్తీక్ ఎస్ కే అజీజ్ బత్తిని వివేక్ పాల్గొన్నారు

# సలాఖపూర్ గ్రామంలో సిసి కెమెరాలు ప్రారంభించిన సీఐ బానోతు రమేష్ నాయక్




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,మద్దూరు, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.మద్దూరు మండల పరిధిలోని సలఖపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ గడిపే మౌనిక అనిల్ కుమార్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఎనిమిది సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గ్రామంలో నేరాలు, దొంగతనాలను అరికట్టడంతో పాటు అనుమానితులు, అపరిచిత వ్యక్తుల కదలికలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కెమెరాలను చేర్యాల సీఐ. రమేష్ నాయక్,మద్దూరు ఎస్ఐ.ఎండీ.అసిఫ్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ రమేష్ నాయక్ మాట్లాడుతూ.. సలఖపూర్ గ్రామంలో ఎనిమిది సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. గ్రామంలో ఎక్కడైనా నేరాలు, దొంగతనాలు జరిగినప్పుడు సీసీ కెమెరాల ద్వారా నిందితులను గుర్తించేందుకు పోలీసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. అపరిచిత వ్యక్తుల కదలికలను కూడా గుర్తించి, నేరాలను నియంత్రించడంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు.ప్రతి గ్రామంలో ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు అవసరమని సూచించారు.గ్రామ ప్రజల భద్రత కోసం సర్పంచ్,దాతలు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎస్ఐ.అసిఫ్,అన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటూ అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శెట్టె ఐలయ్య,పంచాయతీ కార్యదర్శి అశోక్,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,విద్యార్థులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా గౌరవమే పరమావధి... తిరంగా యాత్రలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు కందనూరి శ్రీనివాస్ గౌడ్




మన ప్రజా ప్రతినిధి నర్సాపూర్ 12: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా తిరంగా యాత్రను ఘనంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు కందనూరి శ్రీనివాస్ గౌడ్ నిర్వహించారు.“హర్ ఘర్ తిరంగా“ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భారీ తిరంగా యాత్ర సాగింది. చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకుని “భారత్ మాతా కీ జై“, “వందేమాతరం“ నినాదాలతో యువత, విద్యార్థులు, ప్రజలు యాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, వివిధ సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ “దేశ సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడటమే మనందరి బాధ్యత. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి మన దేశభక్తిని చాటుదాం“ అని పిలుపునిచ్చారు.యాత్ర అంతా దేశభక్తి గీతాలు, డప్పులతో వాతావరణం జాతీయ భావంతో నిండిపోయింది. చివరగా జాతీయ జెండాకు నివాళులు అర్పించారు.

# రూపురేఖలుమార్చిన,కొడవలూరు భక్తవత్సల రెడ్డి చొరవ



మనప్రజాప్రతినిధి న్యూస్ రిపోర్టర్ కృష్ణలిఆగస్టు 12: ఉమ్మడి నెల్లూరు జిల్లా బాలిరెడ్డిపాలెంలోని ముస్లింకుటుంబాలకు చెందిన కబరస్థాన్ అభివృద్ధికి,కొడవలూరు భక్తవత్సల రెడ్డి తన సొంతనిధులతో ముందుకొచ్చారు. పిచ్చి చెట్లతో అడవిని తలపిస్తున్న కబరస్థాన్ ప్రాంతాన్ని శుభ్రపరిచే పనులు చేపట్టడంతో పాటు, కబరస్థాన్‌కు రహదారి సౌకర్యం కల్పించేందుకుచర్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలిరెడ్డిపాలెంలోని ముస్లిం కుటుంబాలు భక్తవత్సల రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి పనులను ఆయన అనుచరుడు షేక్ షాజీ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. కబరస్థాన్ అభివృద్ధికి చొరవ చూపిన భక్తవత్సల రెడ్డి సేవలను స్థానికులు అభినందిస్తున్నారు.

# అర్హులైన అందరికీ చేయూత పెన్షన్లు అందజేయాలి సిపిఐ డిమాండ్




గరిడేపల్లి: మన ప్రజాప్రతి నిధి దినపత్రిక )అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తాను అధికారంలోకి రావటానికి అర్హులైన అందరికీ పెన్షన్లు ఇస్తామని హామీ ఇచ్చి ఎన్నికలలో గెలిచి,ఆ పార్టీ అధికారంలోకి వచ్చి మూడవ సంవత్సరం అవుతున్న నేటికి ఒక్కరికి కూడా కొత్త పెన్షన్ ఇవ్వలేదని ఆగస్టు 15 నాటికి అందరికీ పెన్షన్లు ఇస్తామని దరఖాస్తులు పెట్టుకోమని చెప్పి చివరికి వృద్ధులకు పెన్షన్లు ఇప్పుడు ఇవ్వటం లేదని చెప్పటం ఓటు వేసిన ప్రజలను మోసం చేయడమేనని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు.ఈ రోజు సిపిఐ గరిడేపల్లి మండలం సమితి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ముందు అర్హులైన అందరికీ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేసి అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజన గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా తన తప్పిదాన్ని గుర్తించి,, తాను ఇచ్చిన హామీ మేరకు అర్హులందరికీ పెన్షన్లు ఇచ్చి ఆదుకోవాలని అలాగే అధికారం లోకి రాగానే పెన్షన్ పైసలు డబల్ చేసి ఇస్తామని చెప్పిన దానికి, కట్టుబడి పెన్షన్ పైసలు కూడా పెంచి ఇచ్చి పెన్షన్ దారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజిరెడ్డి, తిరగమల్ల కిరణ్, చెవ్వా ఎంకన్న, జోన్లగడ్డ తిరుపయ్య, సైదులు, ఎడవల్లి ఎంకన్న, సుభాని,తదితరులు పాల్గొన్నారు.

# వేణుంబాక కుటుంబ సభ్యులవైయస్సార్సీపి నాయకులతో మాజీ ఎమ్మెల్యే కలివేటి సంజీవయ్య పరామర్శ



మనప్రజాప్రతినిధి నూస్ రిపోర్టర్ కృష్ణఆగస్టు 12:తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులువేనుంబాక విజయశేఖర్ రెడ్డి, వేనుంబాక లక్ష్మీనారాయణ రెడ్డి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పులివెందుల సంజీవయ్య స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు.వైసీపీ నేత వేణుంబాక విజయ శేఖర్ రెడ్డి మాతృమూర్తి మంగళవారం సాయంత్రం కన్నుమూశారు.సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య బుధవారం నాయుడుపేటలోని వారి స్వగృహానికి వెళ్లి, పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరంవారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవ రెడ్డి వైసీపీ ఓజిలి మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి,నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు ఈదా రత్నశ్రీ,దొరవారిసత్రం మండలఅధ్యక్షులు,అల్లూరి రాహుల్ రెడ్డి, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు పాలేటి నాగార్జున, క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు భావన్ అనుదీప్,నాయకులు రాయపు శేఖర్,లక్ష్మీ ప్రసన్న, కన్మని,తదితరులు వేణుంభాక బ్రదర్స్ ను పరామర్శించారు

## యూరియా యాప్‌ను రద్దు చేయాలంటూ చేగుంట-మెదక్ రహదారిపై పోలంపల్లి రైతుల రాస్తారోకో



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఆగస్ట్ 12,:యూరియా ఎరువుల పంపిణీ కోసం కొత్తగా ప్రవేశపెట్టిన యాప్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పోలంపల్లి గ్రామానికి చెందిన రైతులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. యూరియా లభించక పంటలు దెబ్బతింటున్నాయని, నిత్యం తిప్పలు పడాల్సి వస్తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ చేగుంట - మెదక్ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ కోండి మల్లేష్, ప్రవీణ్, కిషన్, శ్రీను, రవి, ప్రదీప్, స్వామి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేయూత' పింఛన్లకు దరఖాస్తులు చేసుకోండి తాసిల్దార్ బాల లక్ష్మి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఆగస్ట్ 12,:రాష్ట్రంలో 'చేయూత' పథకం కింద కొత్త పింఛన్ల మంజూరుకు ఈ నెల 15 నుంచి మండలం లోని ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరిస్తున్నామని చేగుంట తాసిల్దార్ బల్ లక్ష్మి తెలిపారు. మండలం లో ఉన్న ఒంటరి మహిళలు, వితంతువులు, గీత, చేనేత కార్మికులు, వికలాంగులు, దయాలసిస్ బాధితులు, థాలసేమియా, సికిల్ సెల్, హిమోఫీలియా బాధితులకు పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. గ్రామాలలో లో ఏటా 1.50 లక్షలు, పట్టణాల్లో 2 లక్షల లోపు ఆదాయం ఉన్నవారు అర్హులని, 3 ఎకరాల మెట్ట,5 ఎకరాల మాగాణి లోపు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ నేల 31 వరకు చివరి తేదీ అని, దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమర్పించాలని తెలిపారు. అనంతరం సెప్టెంబర్ ఒకటి తేదీ నుండి దరఖాస్తులను పరిశీలించి, అర్హులను గుర్తించి సంబంధిత జిల్లా అధికారులకు సమర్పిస్తామని తెలిపారు

## "గ్రామ అభివృద్ధికి యువ నాయకత్వం ఎంపీటీసీ బరిలో రొడ్డ భరత్"



మన ప్రజా ప్రతినిధి నర్సాపూర్ 12:రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువ నాయకుడు రొడ్డ భరత్ చిన్న శంకరంపేట మండలం చందంపేట ఎంపీటీసీ స్థానానికి పోటీ చేయనున్నారు.గ్రామ సమస్యలపై అవగాహన ఉన్న యువ నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న రొడ్డ భరత్, ప్రజలకు సేవ చేయడమే ధ్యేయంగా ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి మౌలిక వసతులు కల్పించడం, యువతకు ఉపాధి అవకాశాలు, పారదర్శక పాలన అందించడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా రొడ్డ భరత్ మాట్లాడుతూ "గ్రామ అభివృద్ధికి రాజకీయాలు కాదు, నిబద్ధత కావాలి. గత 5 ఏళ్లుగా ప్రజలతోనే ఉంటూ వారి కష్టసుఖాలు తెలుసుకున్నాను. మీ ఆశీర్వాదంతో గెలిచి గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాను" అని ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపుతానని అన్నారు. గ్రామంలో మంచినీటి సమస్య, సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు.ఎంపీటీసీగా గెలిచి ప్రభుత్వ పథకాలను ప్రతి పేదవాడికి అందించడానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

## 50,వ వివాహ వార్షికోత్సవం




మనప్రజాప్రతినిధి// రైల్వే కోడూరు మండలం: జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం ప్రాంగణం నందు అన్నదాతలు ప్రభుత్వ ఉద్యోగులు పాలెం సుధాకర్, పాలెం జ్యోతి దంపతులు సాఫ్ట్వేర్ ఇంజనీర్ బెంగళూరు,పాలెం రాజు, పాలెం ప్రసన్నకుమారి దంపతులు, ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలం కె.బుడుగుంట పల్లె గ్రామపంచాయతీ విద్యానగర్ గ్రామ వాస్తవ్యులు మరియు నివాసులు కీ.శే. పాలెం.డేవిడ్, కీ.శే. పాలెం సుశీలమ్మ 50వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి పెద్ద కుమారుడు ప్రభుత్వ ఉద్యోగు లు పాలెం.సుధాకర్, పెద్ద కోడలు పాలెం. జ్యోతి, దంపతులు చిన్న కుమారుడు బెంగళూరు పట్టణం ప్రముఖ సాఫ్ట్వేర్ ఉద్యోగులు పాలెం.రాజు, చిన్న కోడలు పాలెం.ప్రసన్న కుమారి, దంపతులుమరియు వారి మనవళ్లు, మనవరాళ్లు ఓబులవారిపల్లి మండలం పెద్దఓ రంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం నందు వారి చేతుల మీదుగా అన్న సంతర్పణం ఏర్పాటుచేసి అందరి ఆకలి తీర్చారు పాలెం వారి కుటుంబ సభ్యులు స్వయంగా అందరికీ వడ్డించి అందరి ఆకలి తీర్చారు జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమ వర్కింగ్ మేనేజర్ దట్టం రఘురామయ్య పత్రికారంగానికి తెలిపారు జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి ఆధ్వర్యంలో భారీ అన్నసంతర్పడం జరిపించారు తెలిపారు

## జ్ఞానానికి నిధి పుస్తకం నర్సాపూర్ BVRIT లో గ్రంథాలయ వారోత్సవాలు




మన ప్రజా ప్రతినిధి నర్సాపూర్ 12:నర్సాపూర్, ఆగస్టు 12: నర్సాపూర్ బీవీ రాజు ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో జాతీయ లైబ్రేరియన్ దినోత్సవం వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. లైబ్రరీ సైన్స్ పితామహుడు డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ జయంతిని పురస్కరించుకొని కళాశాల లైబ్రరీలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబే బి.వి.రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్‌ఐటీ) సరస్వతి బ్లాక్‌లోని సెంట్రల్ లైబ్రరీలో గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డా. ఎస్.ఆర్. రంగనాథన్ జయంతిని పురస్కరించుకుని 134వ జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రంథాలయంలోని పుస్తకాలు, ఈ-వనరులు, ఇతర సమాచార వనరులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కళాశాల డైరెక్టర్ డా. కె. లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల విజయానికి గ్రంథాలయం ముఖ్యమైన ఆధారమని అన్నారు. పాఠ్యపుస్తకాలతో పాటు విజ్ఞాన, సాహిత్య పుస్తకాలను చదవడం ద్వారా జ్ఞానం, ఆలోచనా విధానం, వ్యక్తిత్వ వికాసం పెంపొందుతాయని తెలిపారు. కందుకూరి వీరేశలింగం గారి ప్రసిద్ధ సూక్తి, బాహ్య సౌందర్యం కంటే జ్ఞానార్జనకు ప్రాధాన్యత ఇవ్వాలని, పుస్తక పఠనం వ్యక్తి వికాసానికి ఎంత అవసరమో చెబుతుంది. "చిరిగిన చొక్కా వేసుకున్నా పర్వాలేదు, కానీ మంచి పుస్తకం కొనాలనే" ఈ సందేశం జ్ఞానాభివృద్ధి కి, ఉన్నతమైన ఆలోచనలకు ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు.డీన్‌ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ డా. బంగారు రాజు మాట్లాడుతూ మంచి పఠన అలవాట్లు, సమయపాలన, నిరంతర అభ్యాసం విద్యార్థుల విజయానికి దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడం తో పాటు అకడమిక్ మరియు ప్లేస్మెంట్ శిక్షణకు ముందుగానే సిద్ధం కావాలని సూచించారు.. ఈసీఈ విభాగాధిపతి డా. సంజీవ రెడ్డి, ఫార్మాస్యూటికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. పి. విష్ణు మాట్లాడుతూ విద్యార్థులు రోజువారీ జీవితంలో పఠనాన్ని ఒక అలవాటుగా మార్చుకోవాలని సూచించారు.లైబ్రేరియన్ డా. ఎ. మల్లికార్జున మాట్లాడుతూ బీవీఆర్‌ఐటీ సెంట్రల్ లైబ్రరీలో అధునాతన పుస్తకాలు, అంతర్జాతీయ జర్నల్స్, ఈ-బుక్స్, పరిశోధనా ప్రచురణలు, ఈూజు, సివిల్స్, ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీసెస్ పుస్తకాలు, డిజిటల్ లైబ్రరీ, కిండిల్ ఈ-బుక్స్, ప్రింట్ జర్నల్స్, మ్యాగజైన్లు తదితర వనరులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం గ్రంథాలయ సేవలను ఉదయం 8 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. లైబ్రరీ సిబ్బంది శ్రీమతి శ్రీ వాణి, శ్రీ రవి నాయక్, శ్రీ ఎస్. రాజు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ శ్రీ బి. బాపిరాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ టి.ఎల్.ఎన్. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తీగ లాగితే డొంక కదిలిన ఐకాన్ హాస్పిటల్ డొల్లతనం




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక మిర్యాలగూడ ఆగస్టు12:నల్లగొండ జిల్లా వైద్యశాఖ అధికారుల తనిఖీలతో బయటపడిన ఐకాన్ హాస్పిటల్ అరాచకాలుఆకస్మిక అధికారుల తనిఖీలతో బాధితులకు భరోసా కలిగిందని బాధితుల హర్షం డి ఎం హెచ్ ఓ కు ఐకాన్ హాస్పిటల్ బాదితుల ఫిర్యాదుల పర్వంఐకాన్ హాస్పిటల్ సీజ్ చేసి నా తండ్రి కు ఆత్మ శాంతి కల్పించండిఐకాన్ హాస్పిటల్ పై డిఎంహెచ్ కు ఫిర్యాదులు సమర్పించిన ఐకాన్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ చేయించుకొని మరణించిన వారి కుటుంబ సభ్యులుఅన్ని హాస్పిటల్లో ఒక ఎత్తు! ఐకాన్ హాస్పిటల్ మరో ఎత్తు! ఠాగూర్ సినిమా రిపీట్ చేయటంలో వెన్నుకు పెట్టిన విద్య ఆ హాస్పటల్ వారికే సొంతతండ్రి మరణించిన కనికరించలేదంటూ వాపోయిన మరణించిన వారి కుటుంబ సభ్యులుపేషంట్ మరణించిన చెప్పకుండా బతికే ఉన్నాడని మెడిసిన్ కొనుక్కో రమ్మని తమ కుటుంబ సభ్యులను పంపించిన ఐకాన్ వైద్యులుఆస్తులు అమ్మి బిల్లు అంతట ముట్టజెప్పిన తర్వాత సారీ మా ప్రయత్నాలు మేము చేశాం మీతండ్రి చనిపోయారంటూ చావు కబురు చల్లగా చెప్పింద్రుజలుబు జ్వరం అని తీసుకువస్తే తొమ్మిది రోజులు ట్రీట్మెంట్ చేసి తొమ్మిది లక్షలు వసూలు చేసి కేవలం డబ్బు కోసం చంపేసి చనిపోయాడని ఆరోపించిన బాధితులునిరుపేదలకు జలగల్ల పట్టి పీడించిన ఐకాన్ హాస్పిటల్ ను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ఉదయం నుంచి డి ఎం హెచ్ఓ కార్యాలయానికి బాధితుల క్యూమాకు జరిగిన అన్యాయం ఏ ఒక్కరికి జరగద్దని డిమాండ్




# ఐకాన్ హాస్పిటల్ లో... రియల్ దందా వెలుగులోకి
# ఠాగూర్ సీన్ రిపీట్

- ఐకాన్ హాస్పిటల్‌పై బాధితుల ఫిర్యాదుల వెల్లువ
- నల్లగొండ వైద్యశాఖ అధికారుల ఆకస్మిక తనిఖీలు
- డీఎంహెచ్ఓ కార్యాలయానికి క్యూ కట్టిన బాధితులు
- తండ్రి మరణంపై ఆసుపత్రి వైద్యుల తీరుపై కుటుంబ సభ్యుల ఆరోపణలు
- పేషెంట మృతిని ఆలస్యంగా తెలిపారని బాధితుల ఆవేదన
- తొమ్మిది రోజుల చికిత్సకు రూ.9 లక్షలు వసూలు చేశారని ఆరోపణ
- ఆస్తులు అమ్మి బిల్లులు చెల్లించామని బాధితుల వాపోయారు
- ఐకాన్ హాస్పిటల్‌ను సీజ్ చేయాలని బాధితుల








మనప్రజాప్రతినిధి//నల్లగొండ :తీగ లాగితే డొంక కదిలినట్టుగా వెలుగులోకి వచ్చిన ఆరోపణలు నల్లగొండ జిల్లా వైద్యశాఖ అధికారుల ఆకస్మిక తనిఖీలతో ఐకాన్ హాస్పిటల్‌పై బాధితుల ఫిర్యాదులు వెలుగులోకి వచ్చాయి.ఆసుపత్రిలో చికిత్స పొందిన తమ కుటుంబ సభ్యులకు జరిగిన అన్యాయంపై పలువురు బాధిత కుటుంబ సభ్యులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఫిర్యాదులు సమర్పించారు. ఉదయం నుంచే డీఎంహెచ్ఓ కార్యాలయం వద్ద బాధితులు పెద్ద సంఖ్యలో చేరి తమకు న్యాయం చేయాలని కోరారు.




## "నా తండ్రికి న్యాయం చేయండి.. ఐకాన్ హాస్పిటల్‌ను సీజ్ చేయండి"

ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన తమ తండ్రి విషయంలో ఆసుపత్రి యాజమాన్యం వ్యవహరించిన తీరుపై ఓ కుటుంబ సభ్యుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబానికి జరిగిన పరిస్థితి మరెవరికీ రాకూడదని, ఆసుపత్రిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

## ."చనిపోయాడని చెప్పకుండా మందులు కొనుక్కురమ్మన్నారు"



బాధిత కుటుంబ సభ్యుల ఆరోపణల ప్రకారం.. పేషెంట్ పరిస్థితి విషమించిన విషయాన్ని తమకు పూర్తిగా తెలియజేయకుండా, ఇంకా చికిత్స కొనసాగుతోందన్నట్లుగా వ్యవహరించారని పేర్కొన్నారు. బిల్లులు చెల్లించిన అనంతరం చివరికి పేషెంట్ మరణించినట్లు చెప్పారని ఆరోపించారు.జ్వరం, జలుబుతో వస్తే.. రూ.9 లక్షల బిల్లు?జలుబు, జ్వరంతో ఆసుపత్రికి తీసుకెళ్లిన తమ కుటుంబ సభ్యుడికి తొమ్మిది రోజుల పాటు చికిత్స అందించి సుమారు రూ.9 లక్షలు ఖర్చు చేయించారని మరో బాధిత కుటుంబం ఆరోపించింది. ఆస్తులు అమ్మి బిల్లులు చెల్లించిన తర్వాత కూడా తమకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## బాధితుల డిమాండ్ ఏమిటంటే..

ఐకాన్ హాస్పిటల్‌పై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని, ఆసుపత్రి రికార్డులుబిల్లులుచికిత్స వివరాలను పరిశీలించాలని బాధితులు కోరుతున్నారు. తప్పిదాలు రుజువైతే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ఆసుపత్రిని సీజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.మాకు జరిగిన అన్యాయం మరెవరికీ జరగకూడదు" అంటూ బాధితులు అధికారులను వేడుకున్నారు.డిమాండ్ –మాకు జరిగిన అన్యాయం మరెవరికీ జరగకూడదని విజ్ఞప్తి–ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్

